



# విజయభాను







విశాఖపట్నం, శుక్రవారం 01-06-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 252 పేజీలు : 8 వెల : 1 రూపాయి


### ఉత్తరాంధ్ర అభివృద్ధిని

# సీఎం గాలికి వదిలేశారు

పార్టీ కార్యక్రమాలకు ప్రభుత్వ సొమ్మును ఖర్చు చేస్తున్నారు

చంద్రబాబుపై పవన్ ఫైర్..



వార్త 2లో

# బిజెపికి ఎదురుగాలి

## ఉపఎన్నిక ఫలితాల్లో కాంగ్రెస్‌కు ఘనవిజయం ● విపక్షాల దెబ్బకు బీజేపీ విలవిల

## ప్రభుత్వ ఏర్పాటుకు కాంగ్రెస్ పావులు

ఢిల్లీ : ఉత్తర్రపదేశ్, మహారాష్ట్ర, నాగాలాండ్ రాష్ట్రాల్లోని నాలుగు లోక్‌సభ స్థానాలతోపాటు దేశ వ్యాప్తంగా 10 అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉపఎన్నిక ఫలితాలు బీజేపీకి షాక్ ఇచ్చాయి. దేశవ్యాప్తంగా 4 లోక్‌సభ, 11 అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. దేశవ్యాప్తంగా జరిగిన ఉప ఎన్నికల్లో విపక్షాల ఐక్యతతో బీజేపీకి ఎదురుగాలి తగిలింది. మూడు లోక్‌సభ సిట్టింగ్ స్థానాల్లో ఒకే స్థానాన్ని మాత్రమే బీజేపీ నిలబెట్టుకుంది. 11 అసెంబ్లీ స్థానాల్లో 10 చోట్ల విపక్షాల హవా కొనసాగింది. ఆర్ఆర్‌నగర్ (కర్ణాటక) అసెంబ్లీ స్థానంలో కాంగ్రెస్ విజయం సాధించింది. షాకోట్ (పంజాబ్) అసెంబ్లీ స్థానంలో కాంగ్రెస్ గెలుపొందింది. పాలస్ కడేగావ్ (మహారాష్ట్ర) కాంగ్రెస్ అభ్యర్థి ఏకగ్రీవ ఎన్నికైంది. జోకీహాట్‌లో (బిహార్) జేడీయూపై ఆర్జేడీ అభ్యర్థి షానవాజ్ ఘన విజయం సాధించారు. చెంగన్నూర్ (కేరళ) అసెంబ్లీ స్థానాన్ని సీపీఎం నిలబెట్టుకుంది.



సిల్లీ, గోమియా (ఝార్ఖండ్) అసెంబ్లీ స్థానాల్లో జేఎంఎం గెలుపొందింది. నూర్పూర్ (యూపీ) అసెంబ్లీ స్థానంలో ఎస్పీ విజయం సాధించింది. నూర్పూర్ సిట్టింగ్ స్థానాన్ని బీజేపీ కోల్పోయింది. థరాలీ (ఉత్తరాఖండ్) అసెంబ్లీ స్థానంలో బీజేపీ విజయం రెండు ఉప ఎన్నికల్లో దెబ్బతిన్నారని.. ఇప్పుడు మరో దెబ్బతిన్నారని ధ్వజమెత్తారు. అయినా వరుస ఓటములపై బీజేపీలో ఆత్మ విమర్శ కొరవడిందని తెలిపారు. కర్ణాటక ఎన్నికలతో ప్రారంభమైన బీజేపీ పతనం.. ఇప్పుడు

తరువాయి 2లో

### సామాజిక భద్రతా పింఛన్లు ఇస్తున్న

# ఏకైక రాష్ట్రం ఏ.పీ

- లబ్ధిదారుల్లో ఆత్మగౌరవం పెంచాం
- సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి : మన దేశంలో సామాజిక భద్రతా పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. ఉండవల్లిలోని తన క్యాంప్ ఆఫీసు నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు సామాజిక

తరువాయి 2లో

### బీజేపీకి ఉపఎన్నికల ఫలితాలు



# చెంపపెట్టు

## బీజేపీపై నిప్పులు చెరిగిన యనమల రామకృష్ణుడు

అమరావతి: నాలుగేళ్ల బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలకు ఉపఎన్నికల ఫలితాలు చెంపపెట్టు అని ఏపీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు చెప్పారు. యనమల మీడియాతో మాట్లాడుతూ బీజేపీపై నిప్పులు చెరిగారు. దేశ వ్యాప్తంగా బీజేపీపై ఎదురుగాలి చాలా బలంగా వీస్తోందన్నారు. దీనికి ఉపఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. గతంలో

తరువాయి 2లో






### జిల్లాల పర్యటన తరువాతే...

# రాజకీయ నిర్ణయం

## ఆ వార్తల్లో వాస్తవం లేదు

## మాజీ జేడీ లక్ష్మీనారాయణ



నెల్లూరు: ఏదో ఓ పార్టీలో చేరుతున్నట్టు వస్తున్న వార్తలో వాస్తవం లేదని, జిల్లాల పర్యటన పూర్తి చేసిన తరువాతే... రాజ కీయ నిర్ణయం తీసుకుం టానని మాజీ ఐపీఎస్ లక్ష్మీనారాయణ వెల్లడిం చారు. సమాజానికి తన వంతుగా సేవ చేయాలనే ప్రజల్లోకి వచ్చానని ఆయన చెప్పుకొచ్చారు. చుక్కల భూముల సమస్య పరిష్కారం అయినట్టే... రాష్ట్రంలో ప్రతి సమస్య పరిష్కారం కావాలని లక్ష్మీనారాయణ ఆకాంక్షించారు. రైతలు సబ్సిడీలు, పథకాలు ఆశించడం లేదని, పంటలకి

తరువాయి 2లో

# 826 చోట్ల కొత్త బస్ షెల్టర్లు



హైదరాబాద్: హైదరాబాద్‌లో రెండు కొత్త ఏసీ బస్ షెల్టర్లు ప్రారంభమయ్యాయి. ఖైరతా బాద్ ఆర్‌టీఏ కార్యాలయానికి సమీపంలో, కేపీహెచ్‌బీ కాలనీలో అత్యాధునిక వస తులతో నూతనంగా ఏర్పాటు చేసిన ఏసీ బస్ షెల్టర్లను మంత్రులు కేటీఆర్, జగదీష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా

తరువాయి 2లో


# ఏపీని బెల్ట్‌షాప్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం

## గంజాయి సాగును ఉక్కుపాదంతో అణిచివేస్తున్నాం

## ఏపీ ఎక్సైజ్ శాఖా మంత్రి జవహర్

అమరావతి: గంజాయి, సారా, బెల్ట్‌షాప్ రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను నిలిపేందుకు కృషి చేస్తున్నామని ఏపీ ఎక్సైజ్ శాఖా మంత్రి జవహర్ అన్నారు. నవోదయం కార్యక్రమంలో భాగంగా 9 జిల్లాల్లోని అన్ని గ్రామాలను విజయవంతంగా సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దామని ఆయన తెలిపారు. సారా సేవించడం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తున్నట్టు చెప్పారు. గంజాయి సాగును ఉక్కుపాదంతో అణిచివేస్తున్నామన్నారు. గంజాయి

తరువాయి 2లో

# పూడిమడకలో డీఎల్‌పీవో విచారణ

**కార్యదర్శిపై పింఛన్ నిధులు స్వాహా చేసినట్లు ఆరోపణ**



అచ్యుతాపురం : పూడిమడక గ్రామ పంచాయితీ కార్యదర్శి పెన్షన్ నిధులు స్వాహా చేశారని ఆరోపణపై డీఎల్‌పీవో శిరీషారాణి గురువారం విచారణ చేసేందుకు పూడిమడక వచ్చారు. మరణ రిజిష్టరులో తప్పుడు సమాచారం నమోదు చేసి పంచాయితీ కార్యదర్శి పెన్షన్ నిధులు స్వాహా చేశారని పూడిమడక మాజీ సర్పంచ్ చేపల వెంకటరమణ, మాజీ ఉప సర్పంచ్ చోడిపల్లి అప్పారావు, మేరుగు అప్పల నాయుడు, చోడిపల్లి పెంటయ్య కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై డీఎల్‌పీవో గురువారం పూడిమడక వచ్చి విచారణ జరిపి తమ వెంట రికార్డులు తీసుకెళ్ళారు. కాగా ఇదే పంచాయితీ కార్యదర్శిపై గతంలో ఇంటిపన్నుల వసూళ్ళలో భారీ అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలపై విచారణ జరిగింది.

# పద్యాలలో పరమార్ధం ఇమిడి ఉంటుంది

**- డాక్టర్ స్వప్నహైందవి**



విజయనగరం: పద్యాలలో పరమార్ధం ఇమిడి ఉంటుందని మహారాజా ప్రభుత్వ సంస్కృత కళాశాల ప్రాచార్యులు డాక్టర్ పెన్నేటి స్వప్న హైందవి అన్నారు. మహారాజా ప్రభుత్వ సంస్కృత కళాశాల మరియు తెలుగు భాషా పరిరక్షణ సమితి సంయుక్తంగా ఏర్పాటు చేసిన పద్య పఠన పోటీలలో ఆమె పాల్గొని, దాశరథి, వేమన, సుమతీ,భాస్కర శతక పద్యాలు నైతికవిలువలను కలిగి ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో తొలుత ఏర్పాటు చేసిన పద్య పఠన పోటీలలో విజేతలకు తెలుగు భాషా పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు సముద్రాల గురుప్రసాద్, దేవాదాయ శాఖ విశ్రాంత ఎగ్జిక్యూటివ్ అధికారి నాగార్జున, లిఫ్టింగ్ హేండ్స్ అధ్యక్షులు గౌరీశంకర్‌లు బహుమతులను అందచేసారు. ఈ కార్యక్రమంలో నిత్యదైవ నామస్మరణ సేవాసమితి కార్యదర్శి ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమలో వేగంగా గృహ నిర్మాణాలు




విశాఖపట్నం: విశాఖ పశ్చిమ నియోజకవర్గం 66వవార్డులో నున్న 250మంది లబ్ధిదారులకు గృహ నిర్మాణ సంస్థ ద్వారా వచ్చిన పొసీజింగ్ పత్రాలను ప్రభుత్వ విప్ పశ్చిమ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబబాబు చేతుల మీదుగా గురువారం క్యాంపు కార్యాలయంలో అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగిన తరువాత రాష్ట్రం ఆర్థిక లోటులో కూరుకుపోయి అప్పుల్లో ఉన్నా అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉండడం వలన సంక్షేమ ఫలాలు, అభివృద్ధి పనులు, మౌలిక సదు పాయాలు ఆగకుండా పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచి నవ్యాంధ్రను అభివృద్ధి పథంలో తీసుకెళుతున్నారన్నారు. గత ప్రభుత్వాల్లో హౌసింగ్ స్కీమ్‌లు కట్టుకోవాలంటే భయపడిపోయే వారన్నారు. సిమ్మెంట్ సరిగా ఇచ్చేవారు కాదని, వాటికే తమ కాళ్లు చుట్టూ తిప్పుకునేవారన్నారు. అయినా స్కీమ్‌లు పూర్తికాక అప్పులు పాలయ్యే వారని ఈ సందర్భంగా తెలిపారు.

# ఆనందఘనుడు అద్వితీయుడు శ్రీరామచంద్రుడు



విజయనగరం: శ్రీరామ చంద్రుడు ఆనందఘనుడు, అద్వితీయుడు అని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త జ్ఞానేశ్వర్ కళ్యాణ్ గురూజీ అన్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో ఆయన శ్రీరాముని గొప్పతనం గురించి, శ్రీరామ నామ మహిమ గురించి ప్రవచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాముడు పరమాత్మ, ప్రకృతికి అతీతుడు, పురుషోత్తముడు అని శుద్ధచేతన స్వరూపుడు శ్రీరాముడు అని అన్నారు.శ్రీరాముడు సర్వవ్యాపి, అతనికి గమనాగమనములు లేవని, నిత్యానందస్వరూపుడని, ఆనందమూర్తి, అచలుడు అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిఎస్ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, ప్రాంగణం పరిపాలనాధికారి ఉమామహేశ్వరరావు, మేనేజర్ శ్రీనివాసరాజు, ఎం వి రమణ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని శాఖలు మైనార్టీ నిధులు ఖర్చు చేయాలి

**జిల్లా కలెక్టర్ ఆదేశం**

విజయనగరం: మైనారిటీల అభివృద్ధికి వివిధ ప్రభుత్వ శాఖలు ఖర్చు చేయవలసిన నిధులు పక్రమంగా ఖర్చు చేయాలని జిల్లా కలక్టర్ డా.హరిజవహర్‌లాల్ ఆదేశించారు. గురువారం కలక్టర్ ఛాంబర్‌లో ప్రధానమంత్రి మైనార్టీల సంక్షేమం కోసం రూపొందించిన కొత్త 15 పాయింట్ల కార్యక్రమంపై సమీక్షించారు. ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి, సంక్షేమానికి మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా ఖర్చు చేస్తున్న నిధులకు అదనంగా ఇతర శాఖలు కూడా తమ నిధులలో మైనార్టీల కోసం నిర్ధేశించిన మొత్తాలను ఖచ్చితంగా ఖర్చుచేయాలని ఆదేశించారు. మైనార్టీ సంక్షేమ శాఖద్వారా ఈ ఏడాది 708 మందికి 95.25 లక్షలు ఖర్చు చేసి నూటికి నూరు శాతం సాధించారని తెలిపారు. మిగిలిన శాఖలు నిధులలో మైనార్టీలకు ఖర్చుచేయవలసిన నిధులు విధిగా ఖర్చు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మైనార్టీ సంక్షేమాధికారిణి అన్నపూర్ణ, డిఆర్‌డిఎ పి.డి.సుబ్బారావు, డ్వామా పిడి బి.రాజగోపాలరావు, హౌసింగ్ పిడి మార్గరేట్ థాచర్, డిఇఓ నాగమణి, ఐసిడిఎస్ పిడి ఎ.ఇ.రాబర్ట్స్, మెప్మా పి.డి. యం.లక్ష్మునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గృహనిర్మాణాలను వేగవంతం చేయాలి

**మున్సిపల్ ఛైర్ పర్సన్ రమాకుమారి**

యలమంచిలి రూరల్ : ఎన్టీఆర్ గృహకల్ప పేరున నిర్వహిస్తున్న గ్రూపు హౌస్‌ల నిర్మాణం వేగవంతం చేయాలని కమిషనర్ మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి ఆదేశించారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అధ్యక్షత వహించిన చైర్ పర్సన్ రమాకుమారి మాట్లాడుతూ ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకంలో భాగంగా ఆరు వందల గ్రూపు హౌస్‌లను ముందు మొదటి విడతగా నిర్మాణం చేపట్టేందుకు సిద్దం చేశామన్నారు. ఈ కట్టడాలు వేగవంతం చేస్తే మరో వెయ్యి మంది లబ్ధిదారులకు రెండవ విడత, మూడవ విడత కట్టించేందుకు సిద్ధం చేశామన్నారు. ఇప్పటికే ఇళ్ల స్థలాలు ఉన్న లబ్ధిదారులకు వ్యక్తిగతంగా నిర్మాణాలు చేసుకునేందుకు హౌసింగ్ అధికారులు సర్వే చేసి పనులు చేపట్టాలన్నారు. ఈ వేసవిలో ఎండలు తీవ్రత ఎక్కువగా ఉండటం వలన 24 వార్డులలో ప్రజలకు మంచినీటి కొరత లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని, జ్వరాలతో మంచాన పడుతున్న రోగులను వైద్య సిబ్బంది గ్రామాల్లో సర్వే చేసి తక్షణమే వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాకూరి ప్రసాదరాజ్ ఇప్పటి వరకు మున్సిపాలిటీ పరిధిలో చేసిన అభివృద్ధి పనులను, జూన్ నెలలో చేపట్టే అభివృద్ధి పనుల నివేదికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొఠారు సాంబ, కౌన్సిలర్ చంద్రరావు, మళ్ల శైలజ, పడాల సూరిబాబు, యల్లపు గోపి, పిట్టా శ్రీను, ఆదిశేషు పాల్గొన్నారు.

## అందుబాటులో పచ్చిరొట్ట విత్తనాలు

కొయ్యూరు : రాయితీపై రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు సిద్దంగా ఉన్నాయి. కిలో జనుము రూ.78 ధర నిర్ణయించగా రాయితీ సొమ్ము పోనూ రూ.19.50కు, జీలుగ రూ.78 కాగా రాయితీ పోనూ రూ.17.25కు రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ విత్తనాలను కొనుగోలు చేసి లబ్ధిపొందాలని వ్యవసాయాధికారులు తెలియజేస్తున్నారు.

మొదటి పేజీ తరువాయి

## బిజెపికి ఎదురుగాలి

రెండో అంకం ఉపఎన్నికల ఫలితాలతో తేలిందన్నారు. ఇక 2019 ఎన్నికలతో బీజేపీ ఓటముల పరంపర పూర్తవుతుందని చెప్పుకొచ్చారు. మోదీ శకం 5 ఏళ్లకే ముగిసిపోతుందని జోస్యం చెప్పారు.

అబద్ధాలను నిజాలుగా భ్రమింపజేయడానిక సాధించింది. మహేష్తలా (బెంగాల్) అసెంబ్లీ స్థానంలో తృణమూల్ కాంగ్రెస్ గెలుపొందింది. అంపతి (మేఘాలయ) అసెంబ్లీ స్థానంలో కాంగ్రెస్ విజయం సాధించింది. తాజా గెలుపుతో మేఘాలయలో అతిపెద్ద పార్టీగా కాంగ్రెస్ అవతరించింది. మేఘాలయలో కర్ణాటక తరహా రాజకీయాలు కొనసాగుతున్నాయి. బీజేపీ అధికారానికి చెక్ పెట్టే యోచనలో కాంగ్రెస్ ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని గవర్నర్‌ను కాంగ్రెస్ కోరనుంది.

ఉపఎన్నికల్లో బీజేపీకి ఘోర పరాభవం

ఇప్పటికే ఉత్తరప్రదేశ్, ఘోరక్‌పూర్‌లో సిటింగ్ స్థానాన్ని కోల్పోయిన బీజేపీకి అంతకుమించిన ఘోర పరాభవం ఎదరయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. సిటింగ్ స్థానం కైరానాలో ఆర్‌ఎల్డీ అభ్యర్థి తబస్సుం హసన్ బేగం ఆధిక్యంలో కొనసాగుతున్నారు. ముస్లిం ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉన్న నియోజకవర్గాల్లో కైరానా కూడా ఒకటి. 2014 ఎన్నికల్లో బీజేపీ తరఫున హుకుంసింగ్ విజయం సాధించారు. ఆయన మరణంతో ఎన్నికల జరగ్గా బీజేపీ తరఫున హుకుం సింగ్ కుమార్తె బరిలో నిలిచారు. అయితే విపక్షాల ఐక్యత ముందు బీజేపీ పావులు పనిచేయలేదు.

## బీజేపీకి ఉపఎన్నికల ఫలితాలు చెంపపెట్టు

బీజేపీ పెద్దలు పడుతున్న ఆపసోపాలు తెలుగు దినపత్రికల్లో వచ్చిన ప్రకటనలతో తేటతెల్లమైందన్నారు. దక్షిణాది రాష్ట్రాలపై బీజేపీ వివక్ష చూపడం నిజం కాదా? అని ప్రశ్నించారు. ధొలేరా నగరాన్ని ప్రమోట్ చేసినట్లుగా అమరావతిని ఎందుకు ప్రమోట్ చేయలేదని నిలదీశారు. కేంద్రం ఇచ్చిన నిధుల గురించి మహానాడులో వివరించేసరికి బీజేపీ నాయకులకు వడదెబ్బ తగిలి దిమ్మ తిరిగిందన్నారు. ఆ దెబ్బ నుంచి కోలుకునేందుకే హడావుడిగా తెలుగు రాష్ట్రాల్లో ధొలేరాపై యాడ్స్ గుప్పించారన్నారు. బీజేపీ ఇచ్చిన యాడ్స్‌తో తెలుగువారికి పుండు మీద కారం జల్లినట్లుగా ఉందన్న సంగతి గుర్తించుకోవాలన్నారు.

ఒక వైపు జగన్‌తో లాలూచీ రాజకీయాలు చేస్తూనే.. మరోవైపు పవన్‌కళ్యాణ్‌తో విమర్శలు చేయిస్తున్నారని విమర్శించారు. ఇంకోవైపు కన్నాతో.. ఇంకెవరో లక్ష్మీనారాయణ ముఖ్యమంత్రి అవుతాడని చెప్పించడం.. మరోవైపు ఐవైఆర్ కృష్ణారావుతో పుస్తకాలు రాయించడం, రమణ దీక్షితులతో ఆరోపణలు చేయించడం ఇవన్నీ చూస్తుంటే ఎవరో చెప్పినట్లుగా ఆపరేషన్ గరుడ ప్రచారం నిజమేనేమో అని అనుమానం కల్గుతుందన్నారు. ఇదే ధోరణితో వ్యవహరిస్తే బీజేపీ పెద్దల వ్యూహం బెడిసికొట్టడం ఖాయమన్నారు. కన్నడియుల వలే ఏపీ ప్రజలు కూడా బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని బీజేపీని యనమల హెచ్చరించారు.

## సామాజిక భద్రతా పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏ.పీ నే

భద్రతా పింఛన్ల పంపిణీపై అధికారులతో సమీక్షించారు. అంతేకాదు ప్రతి ఏడాది రూ.6 వేల కోట్లకు పైగా సొమ్మును పింఛన్లకు ఖర్చు చేస్తున్న రాష్ట్రం కూడా ఏపీనేనని సిఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. పింఛన్ల పంపిణీపై రాష్ట్ర ప్రజల్లో 80% సంతృప్తి ఉందన్నారు. పింఛన్ల పంపిణీ ద్వారా లబ్దిదారుల్లో ఆత్మగౌరవం పెంచామని చంద్రబాబు చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రతినెలా ఒకటో తేదీనే పింఛన్ల పంపిణీ జరిగేలా శ్రద్ధ పెట్టాలని ఆయన అధికారులకు సూచించారు. సమీక్ష సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఎంత మందికి పింఛన్లు ఇస్తున్నారు... కొత్తగా ఎన్ని పింఛన్లు మంజూరయ్యాయనే వివరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 47,26,341 మందికి ప్రతినెలా పింఛన్లు అందజేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. సందర్భంగా ముఖ్యమంత్రి మత్స్యకారులకు ఫించన్ల పంపిణీ గురించి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న 33,722 మంది మత్స్యకారులకు తక్షణమే పింఛన్లు అందజేయాలని సిఎం ఆదేశించారు. అలాగే పింఛన్ల పంపిణీకి నగదు కొరత లేకుండా చూడాలని అధికారులను సిఎం ఆదేశించారు. సేవా దృక్పథంతో సంక్షేమ శాఖ యంత్రాంగం, అధికారులు పనిచేయాలని చంద్రబాబు హితవు పలికారు. రూపాయి అవినీతికి ఆస్కారం లేకుండా రాష్ట్రంలో 50లక్షల కుటుంబాలకు రూ.6 వేల కోట్లు అందిస్తున్నామని సిఎం ఈ సందర్భంగా వెల్లడించారు. పేదల సేవే మన పరమావధిగా భావించాలని అధికారులకు చంద్రబాబు దిశానిర్ధేశం చేశారు.

## 826 చోట్ల కొత్త బస్ షెల్టర్లు

మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ, పీపీపీ సంయుక్తంగా ప్రపంచ స్థాయి బస్ షెల్టర్ల నిర్మాణం చేపడుతున్నా యన్నారు. రాబోయే 6 నెలల్లో బస్సు షెల్టర్లు పూర్తి చేస్తామని కేటీఆర్ చెప్పారు. త్వరలో 3,800 ఆర్టీసీ బస్సులను ఆధునీకరిస్తాం. అందులో భాగంగా 500 ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెడుతున్నామన్నారు. హైదరాబాద్‌ను కాలుష్యరహిత నగరంగా తీర్చిదిద్దుతాం. మెట్రో వల్ల కలిగే ఇబ్బందులను కూడా పరిష్కరిస్తామని మంత్రి కేటీఆర్ తెలిపారు. కొత్త బస్ షెల్టర్లలో ఏసీ, వైఫై, ఏటీఎం, సీసీటీవీ సౌకర్యం, ఎమర్జెన్సీ హారన్, మొబైల్ ఛార్జింగ్, డస్ట్‌బిన్లు, టికెట్ల కౌంటర్లు, ఫీడింగ్ రూమ్, మంచినీరు వంటి మెరుగైన సౌకర్యాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, మేయర్ బొంతురామ్మోహన్, జీహెచ్ఎంసీ కమిషనర్ జనార్దన్ రెడ్డి, పలువురు నేతలు పాల్గొన్నారు.

## జిల్లాల పర్యటన తరువాతే రాజకీయ నిర్ణయం

గిట్టుబాటు ధర ఇస్తే చాలంటున్నారని లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. అయితే 2019 ఎన్నికల్లో ఏపీ బీజేపీ సీఎం అభ్యర్థి మాజీ జేడీ లక్ష్మీనారాయణనే అనే చర్చ జరుగుతోంది. ఏపీ బీజేపీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ బుధవారం మీడియాతో సమావేశంలో పాల్గొన్నారు. ఏపీ బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థి జేడీ లక్ష్మీనారాయణా.. కన్నా లక్ష్మీనారాయణా అంటూ విలేకర్లు అడిగిన ప్రశ్నకు కన్నా సమాధానమిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ.. పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ఎవర్ని నిర్ణయిస్తారో వాళ్లే ముఖ్యమంత్రి అవుతారని ఆయన చెప్పారు. ఈ మధ్య ఆర్‌ఎస్ఎస్‌కు సంబంధించిన ఓ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ పాల్గొనడం కూడా ఈ చర్చకు మరింత బలాన్ని ఇస్తోంది. ఆయన సంఘ్ వ్యక్తి అని.. రానున్న ఎన్నికల్లో కచ్చితంగా బీజేపీలో చేరతారని విశ్లేషణలు మొదలయ్యాయి. ఆయన మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి వీఆర్ఎస్ తీసుకున్న తర్వాత ఏపీలో జిల్లాల పర్యటనలో ఉన్నారు. రైతుల సమస్యలను తెలుసుకుంటున్నారు. పార్టీ గురించి, పోటీ గురించి ఆయన స్వయంగా చెప్పకపోయినా వ్యవసాయ శాఖ మంత్రిగా పని చేయాలని ఉందన్న విషయాన్ని ఆయన గతంలో చెప్పారు.

## ఏపీని బెల్ట్‌షాప్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం

రవాణాకు యువత ఎక్కువగా పాల్పడుతున్నారని, దీన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. బెల్ట్ షాప్‌లపై 7351 కేసులు నమోదు చేశామన్నారు. బెల్ట్ షాప్‌ల నియంత్రణకు కట్టుబడి ఉన్నామన్నారు. ఇప్పటికే అనేక చర్యలు తీసుకున్నామని, పీడి యాక్టును కూడా పెడుతున్నామని మంత్రి జవహర్ వెల్లడించారు.

# రెండో రోజు మూతపడిన బ్యాంకులు

నర్సీపట్నం : యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యుఎఫ్‌బియు) రెండు రోజులు పిలుపునిచ్చిన దేశవ్యాప్త సమ్మెతో రెండో రోజు కూడా పట్టణంలోని అన్ని బ్యాంకులు మూతపడ్డాయి. దీంతో ఖాతాదారులు నగదు కోసం ఇబ్బందులు పడ్డారు. ఈ సందర్భంగా రీజనల్ సెక్రటరీ రూరల్ నుక్కల సత్యనారాయణ, నర్సీపట్నం ఎస్‌బిఐ బ్రాంచ్ సెక్రటరీ సంగమిజిత్ సాహు, నర్సీపట్నం ఎస్‌బిఐ ఏడిబి బ్రాంచ్ సెక్రటరీ వరహాలబాబు, మాట్లాడుతూ 2017 నవంబర్ 1 నుండి వేతన సవరణ ఒప్పందం అమలు కావల్సి ఉందన్నారు. వెంటనే 11వ వేతన సవరణ ఒప్పం దం త్వరితగతిన అమలు చేయాలన్నారు. బ్యాంకు ఉద్యోగుల ఆఫీసర్ల శ్రమకు తగిన వేతన పెరుగుదల, మెరుగైన సర్వీసు కండిషన్లు, జనరల్ మేనేజర్ స్థాయి వరకు వేతన సవరణ ఒప్పందం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## 388 జిఒపై గ్రామసభలు

రోలుగుంట : ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన 388 జిఒపై రోలుగుంట మండలంలోని పలు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నారు. ఎంకె.పట్నం, బిబి.పట్నం, కొండపాలం, శరభవరం, రాజన్నపేట, అర్ల, గుర్రాలబయలు, నిండుగొండ గ్రామాల్లో నిర్వహించారు. ఆర్ఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో నాలుగు రోజులుగా రెవెన్యూ అధికారులు స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా వంద గజాలలోపు ప్రభుత్వ స్థలాలకుపట్టాలు మంజూరు చేస్తారని ఆర్ఐ అన్నార. ప్రభుత్వ జిఒ 388 ప్రకారం 100 గజాల నుండి 500 గజాల లోపు ఉన్న స్థలాలకు మార్కెట్ విలువ ప్రకారం సొమ్మును వసూలు చేసి పట్టాలు మంజూరు చేస్తామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతీ గ్రామంలో జరుగుతుందన్నారు.

# జగన్మోహన్‌రెడ్డితోనే నాయిబ్రాహ్మణుల సమస్యల పరిష్కారం



విజయనగరం : నాయిబ్రాహ్మణుల సమస్యల పరిష్కారం జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యమని శాసన మండలి సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఉత్తరాంధ్ర కన్వీనర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. గురువారం విజయనగరం నియోజక వర్గ నాయిబ్రాహ్మణ సంఘం సభ్యులు ఎమ్మెల్సీ కోలగట్లను కలసి కృతజ్ఞతలు తెలియజేసి పుష్ప గుచ్చం అందజేశారు. ఇటీవల ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా కృష్ణాజిల్లా ముదినేపల్లి వద్ద నాయిబ్రాహ్మణులు కలసి తమ సమస్యలు జగన్‌కు వివరించినపుడు తక్షణం స్పందించి తమ పార్టీ అధికారంలోకి రాగానే నాయి బ్రాహ్మణుల సమస్యలు తక్షణం పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం అభినందనీయమని నాయకులు కోలగట్లతో అన్నారు. కోలగట్లను కలిసిన వారిలో జిల్లా నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రామేశ్వరపు రామారావు, పట్టణ, మండల అధ్యక్షులు ఉప్పుడిసత్యనారాయణ, దిమిలి పైడిరాజు, జిల్లా గౌరవ అధ్యక్షులు పండూరి సత్యం, జిల్లా కోశాధికారి తోటపల్లి బుజ్జిబాబు, కురువాడ సూరిబాబు, మూగండి సీతారాం, రామేశ్వరపు అప్పారావు, సంఘం సభ్యులు తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర పాలక అధ్యక్షులు ఆశపు వేణు, పట్టణ యువ జన విభాగం అధ్యక్షులు అల్లు చాణక్య, రెడ్డి గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర అభివృద్ధిని

# సీఎం గాలికి వదిలేశారు

విజయనగరం : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఫైర్ అయ్యారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిని చంద్రబాబు గాలికి వదిలేశారంటూ దుయ్యబట్టారు. గురువారం విజయనగరం జిల్లా కురుపాం నియోజకవర్గంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా 90 శాతం మంది గిరిజనులు ఉన్న కురుపాం నియోజకవర్గంలో సమస్యలు తెలుసుకోవడానికి వచ్చానని చెప్పారు.

గిరిజనులు, సామాన్యుల సమస్యలను తెలుగుదేశం పార్టీ (టీడీపీ) పరిష్కరిస్తుందని భావించినట్లు వెల్లడించారు. అయితే, తెలుగుదేశం ప్రభుత్వం ప్రజాసమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తానన్న కేంద్ర ప్రభుత్వం మొండి చేయి చూపిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఓట్ల కోసం మాత్రమే గిరిజనుల వద్దకు రాజకీయ పార్టీలు వస్తున్నాయని ఆరోపించారు.

మహానాడు కోసం మంచినీళ్లలా డబ్బును ఖర్చు చేస్తున్న ప్రభుత్వం.. పూర్ణపాడు లేబేసు వంతెనను నిర్మించలేకపోతోందని విమర్శించారు. కురుపాంలో కనీస వైద్య సౌకర్యాలు కూడా లేవని అన్నారు.

కేవలం ముఖ్యమంత్రి తిరగడానికి మాత్రమే రోడ్లు వేసుకుంటున్నారని దుయ్యబట్టారు. మంచి నీరు వెళ్లలేని ప్రాంతాలకు సైతం కూల్‌డ్రింక్స్, మద్యం ఎలా వెళ్తోందని ప్రశ్నించారు.

ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని అన్నారు. పరిస్థితి ఇలానే కొనసాగితే మరో కళింగ ఉద్యమం వచ్చిన ఆశ్చర్య పోనక్కర్లేదని చెప్పారు.

# యుజిడి కల్వర్ట్ పనులు జూన్ నెలాఖరునాటికి పూర్తి చేయండి

అవసరమైన చోట గ్రేటింగ్స్ ఏర్పాటు చేయండి
పూడిక తీయడం ద్వారా సక్రమ ప్రవాహం
మురుగు కనిపించకుండా బీచ్‌ను రూపొందించండి
జివిఎంసి కమిషనర్ హరినారాయణన్





విశాఖపట్నం: కోస్టల్ బ్యాటరీ వద్ద యుజిడి కల్వర్టు పనులను జూన్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా గురువారం ఆయన యుజిడి పనులు, బీచ్ క్లీనింగ్‌పై పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవసరమైనచోట గ్రేటింగ్స్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా కాలువలలో పూడిక తీయడం ద్వారా స్టార్మ్‌వాటర్ సక్రమ ప్రవాహానికి దోహదపడేలా చూడాలని కోరారు. అనంతరం ఊటగెడ్డ బౌండరీలను ఖరారు చేయాలని ఆదేశించారు. బీచ్ ఏరియాలో చెత్త లేకుండా చూడాలని పేర్కొన్నారు. బీచ్‌లో మురుగు అనవాళ్ళు కనిపించకుండా చొరవ చూపాలని కోరారు.

కోస్టల్ బ్యాటరీ నుండి విశ్వప్రియఫంక్షన్ హాలు వరకు బీచ్‌లో పర్యటించి పలు సూచనలు చేశారు. యుజిడి కాలువలు బీచ్‌లో కలవకుండా చూడాలని కోరారు.

తరచు చెప్పుతున్నప్పటికి పనులు సక్రమంగా నిర్వహించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. సందర్శకులకు అసౌకర్యం కలగకుండా చూడాలని పేర్కొన్నారు.

పర్యటనలో సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, యస్.ఇ వినయ్‌కుమార్, పల్లంరాజు, సి.పి.సురేష్‌కుమార్, ఏసిపి సత్యనారాయణ, జోనల్ కమిషనర్ చిట్టిబాబు, ఏ.యం.ఓ.హెచ్ డా.సుధాకర్, ఇ.ఇ లు గణేష్‌కుమార్, మహేష్, కేశవరెడ్డి, రాంమ్మోహన్, వెంకటి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# దుర్గమాంబను అమ్మవారిని దర్శించుకున్న అమర్



అనకాపల్లి : మండలంలో సుందరయ్యపేట గ్రామంలో వెలసిన దుర్గమాంబ అమ్మవారిని వైఎస్ఆర్‌సిపి నాయకులు గుడివాడ అమర్‌నాథ్ గురువారం దర్శించుకున్నారు. పండుగ సందర్భంగా విచ్చేసిన ఆయనకు వైఎస్ఆర్‌సిపి అనకాపల్లి మండల విద్యార్ది విభాగ అధ్యక్షులు బాదపు హరికృష్ణ ఘనస్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో నాయుడు, రమణ, గోవింద్, చిన్నారావు, మహేష్, వైసిపి నాయకులు గొర్లి సూరిబాబు, భీశెట్టి జగన్, తదితరులు పాల్గొన్నారు.

# సూర్రెడ్డి మృతి పట్ల ఎమ్మెల్సీ మూర్తి దిగ్భ్రాంతి

విశాఖపట్నం: మాజీ ఎమ్మెల్యే , వుడా మాజీ చైర్మన్ తొండాపు సూర్యనారాయణ రెడ్డి ఆకశ్మిక మృతి పట్ల రాష్ట్ర శాసన మండలి సభ్యుడు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సానుభూతును తెలిపారు.విశాఖ నగర ప్రజల మనస్సుల్లో సుస్థిరమైన స్థానాన్ని ఏర్పారుచుకున్నారని,నగరం అభివృద్ధికి ఆయన ఆనేక కార్యక్రమాలు నిర్వహించారని డాక్టర్ మూర్తి పేర్కొన్నారు.విశాఖ రాజకీయాల్లో క్రీయాశీలక పాత్రను పోషించారని తెలిపారు. తన అత్యంత ఆప్తుడిని కోల్పోయానని డాక్టర్ మూర్తి సంతాప సందేశంలో పేర్కొన్నారు.

**దేవినేని మృతికి మూర్తి సంతాపం :**

ఇండయాన్ ఆయిల్ కార్పోరేషన్ రిటైర్డ చీఫ్ టెర్మినల్ మేనేజర్ దేవినేని అప్పారావు మృతికి రాష్ట్ర శాసన మండలి సభ్యుడు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి సంతాపం తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయనతో ఉన్న అనుబందాన్ని గుర్తు చేసుకున్నారు. దేవినేని వృత్తి పట్ల అంకితభావంతో ఉండేవారని చెప్పారు.నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని మూర్తి తెలిపారు.

# మానసిక ఒత్తిడి లేకుండా మనోవికాసం కలిగించే చదువులు అవసరం

ఏ.యూ. ఉపకులపతి జి.నాగేశ్వరరావు



ఆంధ్రా యూనివర్శిటీ : మానసికమైన ఒత్తిడి లేకుండా సరదాగా, ఆనందంగా సందడి చేసుకుంటూ మనోవికాశం కలిగించే విద్య నేర్పే ఈ విధానం చాలా బాగుందని ఆంధ్రా యూనివర్సిటి వైస్ చాన్సలర్ జి.నాగేశ్వరరావు అన్నారు. ఎయు ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో పర్యావరణ మార్గదర్శి వైశాఖి నిర్వహించిన ఆటా, పాటలూ, నృత్యాలతో కూడిన చదువు అనే అంశం మీద గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉదయాన్నే ప్రతీ ఒక్కరి పట్ల గౌరవంగా ఉండేలా పిల్లలను తీర్చి దిద్దేందుకు "చల్లని తల్లీ చదువుల తల్లికి నమో నమో: చక్కని చదువులు నేర్పే గురువుకు నమో, నమో: ఎల్ల వేళలా మంచిని కోరే తల్లిదండ్రులకు నమో, నమో: అందమైన మన భారత మాతకు నమో, నమో: జీవవైవిధ్యంతో పరిఢవిల్లే భూమాతకు నమో, నమో:" అనే ప్రార్థనతోనే పిల్లల్లో ఒక మానసిక వికాసం కలుగుతుందన్నారు. ఈ అభినయ గేయం వారు తప్పులు చేయకూడదనీ, ప్రతి ఒక్కరికీ నవ్వుతూ గుడ్ మోర్నింగ్ చెప్పాలనే ఆలోచనను కల్పిస్తుందని ఈ విధానం చాలా బాగుందని ఆయన వివరించారు.

ఆంధ్రా యూనివర్సిటి రిజిస్ట్రార్ వై. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ 3 సంవత్సరాల వయస్సు నుండి 13వ సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు ఇటువంటి శిక్షణ అవసరమన్నారు.

భారత ప్రభుత్వ ఇంధన వనరులు, ఆర్ధికశాఖ విశ్రాంత కార్యదర్శి ఇ ఎ ఎస్ శర్మ మాట్లాడుతూ పర్యావరణ దినోత్సవాల వివరాలూ, ఆవశ్యకత, బాలల హక్కులు గురించి తెలియజేయడం ప్రతి ఒక్కరి కర్తవ్యమన్నారు. ప్యాకెట్ ఫుడ్ ప్రభావం, ప్లాస్టిక్ ప్రభావం, చిరుధాన్యాల అవసరం, జీవావరణం ఆవశ్యకత, కొండలూ, అడవుల అవసరం, పర్యావరణ హితంగా జీవించడం అవసరం. రైతులు, ప్రపంచ వ్యాప్తంగా పలువురు వ్యక్తులు సాధించిన విజయగాధలు వివరించడం, ఆవశ్యకత గురించి వివరించడం ఈ విద్యా విధానంలో ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎయు ఇంగ్లీషు మీడియం స్కూల్ కరెస్పాండెంట్ బి. ప్రసాదరావు, ప్రిన్సిపాల్ నర్సింగరావు, బిల్డర్స్ అసోషియేషన్ అధ్యక్షులు ఎ. కాశీ విశ్వేశ్వరరావు, ప్రముఖ సినీ నటుడు మిశ్రో తదితరులు పాల్గొని మాట్లాడారు.

విద్యార్థులు, పిఎమ్‌వి వాలంటీర్లు పలు నృత్యాలూ, కోలాటంతో విద్యార్థులనూ, కార్యక్రమానికి విచ్చేసిన వారికీ ఆలోచింప చేసే విధంగా, కనుల విందుగా ప్రదర్శనలు నిర్వహించారు.

# గాయనీ లలితా ప్రభాకర్ కన్నుమూత

కళాకారుల అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు





విశాఖపట్నం: నగరానికి చెందిన ప్రఖ్యాత గాత్ర సంగీత కళాకారిణి ఎం.లలితాప్రభాకర్ (72) బుధవారం సాయంత్రం 6 గంటల సమయంలో గుండెపోటుతో మృతి చెందారు. ఐదున్నర దశాబ్దాల పాటు గాయనిగా, సంగీతకారిణిగా కళారంగానికి విశిష్ట సేవలందించారు. గాన కళాసరస్వతి, మధరకళామణి, విశాఖ గానకోకిల, స్వరనారీమణి వంటి ఎన్నో పురస్కారాలు అందుకున్నారు. 2500కు పైగా కచేరీల్లో పాల్గొనడమే కాకుండా ఎంతో మందికి గానం, సంగీతం శిక్షణలో తర్ఫీదునిస్తూ కళాకారులుగా తీర్చిదిద్దారు. బుధవారం మధ్యాహ్నం మాడుగులలో జరిగిన గాత్రకచేరీలో పాల్గొని దొండపర్తి రామాలయం సమీపాన గల ఆమె నివాసానికి దరిలో నడుస్తూ వస్తుండగా స్పృహ కోల్పోయారు. ప్రైవేట్ హాస్పిటల్‌లో చేర్పించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె మరణ వార్త తెలిసి గురువారం ఉదయం ప్రముఖ గాయనీమణులు గార అరుణ, కె.పాపాబాయి, విశాఖ కళా సంఘాల గౌరవ అధ్యక్షులు కొణతాల రాజు, ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు చెన్నా తిరుమల రావు, విశాఖ కళాకారుల సంఘం అధ్యక్షులు క్యాలు జనార్ధన్, శారదా కళానికేతన్ ప్రతినిధులు బి.పరశురాం, రాధారాణి, రమణాచారి, గాయకులు వడ్డాది గోపాలకృష్ణమూర్తి, పల్లా వెంకటేష్ మాస్టారు, రచయిత మోదు రాజేశ్వరరావు తదితరులు హాజరై గాయని లలిత పార్థివదేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం జ్ఞానాపురంలోని హిందూ శ్మశానవాటికలో అంత్య క్రియలు జరిగాయి.

# ఘనంగా ప్రారంభమైన శతాబ్ధి ఉత్సవాలు



విశాఖపట్నం: స్థానిక మహారాణిపేట, పునీత అంతోని వారి దేవాలయం శత వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గత ఏడాది జూన్ మాసంలో ప్రారంభమైన వేడుకలు ఈ ఏడాది జూన్ మాసం 13వతేదీతో ముగి యనున్న సందర్భంలో గురు వారం సాయంత్రం దేవా లయం ఆవరణలో ముగింపు వేడుకలు ఘనంగా ప్రారంభ మైనాయి.

ఈ సందర్భంలో రెవరెండ్ ఫాదర్ పి.యుగళ్‌కుమార్ అంతోని వారి ముఖచిత్రం ఉన్న పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గురువారం నుండి 13 రోజుల పాటు నిరవధికగా త్రిదశ ప్రార్ధనలు జరుపనున్నట్లు తెలిపారు. ప్రతిరోజు సాయం త్రం 5 గంటలకు ప్రారంభం కానున్న ప్రార్ధనలు జిల్లాలలో వివిధ దేవాలయాలకు, మత సంస్థలకు



చెందిన గురువులచే నిర్వహించనున్నట్లు తెలియజేస్తూ సంబంధిత వివరాలతో కూడిన పోస్టర్‌ను విడుదల చేశారు. తదుపరి జూన్ 13వతేదీన సాయంత్రం 4 గంటలకు విశాఖ అతి మేత్రాసన ఆర్చిబిషన్ మల్లవరపు ప్రకాష్ వారి ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చర్చి శత వసంతాల జ్ఞాపికగా పోస్టల్ స్టాంపును ఆవిష్కరించనున్నారు.

# బర్మకేంప్ లో 1200 మంది కి ఉచిత వైద్యం

ఎమ్‌పిఎమ్ ట్రస్టు వైద్య శిభిరం

విశాఖపట్నం: రాష్ట్ర శాసన మండలి సభ్యుడు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఎమ్.పి.ఎమ్. ట్రస్టు ఇటీవల ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి గురువారం స్థానిక బర్మకేంప్ అల్లూరి సీతారామరాజు నగర్‌లోని 38వ వార్డు కమ్యూనిటి హల్ లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా ఎమ్‌పిఎమ్ ట్రస్టు ఉచిత వైద్య శిబిరాల నిర్వహణపై దృష్టి నిలిపిందన్నారు. కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమతమవుతున్న స్థానికులు ఈ వైద్య సేవలు పొందాలన్నారు.ఈ శిభిరంలో మూత్రపిండాల సమస్యలు, స్త్రీలసమస్యలు, క్షయ, మోకాళ్ళలో ఆరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు. ఈ ఉచిత వైద్య శిభిరం ద్వారా స్థానికలలో ఆధికశాతం మంది కంటి సమస్యలు, వినికిడి సమస్యలతో బాధ పడుతున్నాట్లు వైద్యలు గుర్తించారు.

గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు.



కాగా గురువారం దంత పరీక్షలు, కంటి వైద్య పరీక్షలు, స్త్రీ సంబంధిత పరీక్షలు, సాధారణ పరీక్షలు మొత్తం 1200 మందికి నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయుకులు గన్నవీరన్నచౌదరి, అప్పారావు,లాలోచి,అర్జున్,వెంకటలక్ష్మి ట్రస్ట్ నిర్వాహకులు ఆళ్ళ శ్రీనివాసు, పి.వి.రామారెడ్డి, శంకరావు, లేళ్ళ కోటేశ్వరరావు, పాండు తదితరులు పాల్గొన్నారు.

# 72వ వార్డు గణేశ్ నగర్‌లో సీసీ రోడ్డు కాలువలకు శంకుస్థాపన చేసిన పాశర్ల



సింహాచలం : 72వ వార్డు పరిధి గణేశనగర్ కాలనీలో పెందుర్తి ఎం ఎల్ ఏ బండారు సత్యనారాయణ మూర్తి శాంక్షన్ చేసిన 15 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్ మరియు కాల్వలకు శంకుస్థాపన కార్యక్రమం కి టిడిపి అర్బన్ జిల్లా ఉపాద్యక్షుడు పాశర్ల ప్రసాద్ ముఖ్య అతిదిగా హజరై కొబ్బరికాయకొట్టి గునపంతో త్రవ్వి శంఖుస్థాపన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో 72 వ వార్డు అద్యక్షుడు పిసినివరహానరసింహం మరియు టిడిపి నాయకులు లండ శ్రీను ఇతర నాయకులు మరియు కాలనీ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# పదవీవిరమణ అనంతరం అందరు ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలి

**జివియంసి కమిషనర్ హరినారాయణన్**



విశాఖపట్నం : పదవీ విరమణ అనంతరం అందరు ఆరోగ్యంగా సంతోషంగా జీవితం కొనసాగించాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాలులో పదిమంది సిబ్బంది పదవీ విరమణ గావించిన వారికి గురువారం ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ సర్వీసులో ఉత్తమ సేవలందించిన సిబ్బందికి అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. రిటైర్ అయిన వారికి పింఛను బెనిఫిట్స్ సకాలంలో అందేలా చూడాలని కోరారు. సిబ్బంది భాగస్వామ్యం, సేవలుతోనే విశాఖ నగరం స్వచ్ఛనగరంగా రూపొందినట్లు అభిలషించారు. కార్యక్రమానికి అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి అధ్యక్షతవహించారు. గుర్తింపు యూనియన్ గౌరవ అధ్యక్షులు యం.ఆనందరావు, కార్యదర్శి ఎల్.భాస్కరరావు తదితరులు ప్రసంగించారు. అనంతరం సి.హెచ్.వి.వి.రమణారెడ్డి, పి.ఈశ్వరరావు రెడ్డి, జె.వెంకటరావు, బి.యం.నాయుడు, పి.అప్పలనసరసమ్మ, బి.గంగమ్మ, ఇ.వెంకటస్వామి, బి.ముసలినాయుడు, కె.శంకరరావు, ఆర్.మంగమ్మలను కమిషనర్ సన్మానించారు.

# ఆచార్యుల సేవలు విలువైనవి

వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు



ఆంధ్రవిశ్వవిద్యాలయః ఆంధ్రా యూనివర్శిటీకి ఆచార్యులు విలువైన సేవలు అందిస్తున్నారని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. గురువారం ఉదయం ఏయూ మెరైన్ ఇంజనీరింగ్ విభాగంలో పదవీ విరమణ చేస్తున్న ఆచార్య ఎస్.వి ఉమామహేశ్వర రావు దంపతులను వీసీ నాగేశ్వర రావు సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఆచార్య ఉమామహేశ్వర రావు మహిళా ఇంజనీరింగ్ కళాశాల విభాగాధిపతిగా సమర్ధవంతంగా సేవలు అందించారన్నారు. పదవీ విరమణ తరువాత సైతం తమ తమ మేధస్సును వర్సిటీ ప్రగతికి వినియోగించాలని సూచించారు.

పదవీ విరమణను పురస్కరించుకుని విభాగంలో డ్రై డాకింగ్, షిప్ రిపైర్ అంశంపై సదస్సును నిర్వహించారు.

కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎస్ అవధాని, విభాగాధిపతి ఆచార్య ప్రసాద్, ఐఎంఇ(ఐ) చైర్మన్ సిహెచ్ శ్రీరామ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను
## సంపాదకీయం

### డ్రైవర్లకు అవగాహన ముఖ్యం

రాష్ట్రంలోని రహదారులపై వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. కరీంనగర్ నుంచి వరంగల్ పోయే మార్గంలో మానకొండూరు మండలం చెంజర్ల దగ్గర ఘోర ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం చెందగా 30 మంది వరకు గాయపడ్డారు. వీరిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నది. లారీ వేగంగా పోతూనే మరో లారీని దాటబోయి ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. రాజీవ్ రహదారిపై జరిగిన దుర్ఘటన కూడా దిగ్భ్రాంతికరమైనది. సిద్ధిపేట జిల్లా గజ్వేల్ మండలంలోని రిమ్మనగూడ దగ్గర ప్రమాదంలో 14 మంది ప్రాణాలు కోల్పోగా 20 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటన తీరే అత్యంత బీభత్సంగా ఉన్నది. వేగంగా ప్రయాణిస్తున్న లారీ తమ ముందు ప్రయాణిస్తున్న బస్సును ఢీకొని కుడివైపు దూసుకుపోయి డివైడర్ దాటి ఎదురుగా వస్తున్న కంటైనర్‌ను ఢీకొట్టింది. ఈ రెండు వాహనాల మధ్య క్వాలిస్ వాహనం నలిగి పోయింది. ఈ దుర్ఘటన తలుచుకుంటేనే ఒళ్ళు గగుర్పొడిచేదిగా ఉన్నది. నిష్కారణంగా ఇంత మంది జీవితాలు అర్ధాంతరంగా ముగియడం బాధాకరం. పుణ్యక్షేత్రాలకు వెళ్ళి వస్తున్న కుటుంబం ఈ విషాదానికి గురైంది. కుమార్తె పెళ్ళి సంబంధం కోసం వెళుతున్న ఒక తల్లి కన్ను మూసింది. ఒక్కో కుటుంబానిదీ ఒక హృదయ విదారక గాథ. ప్రమాదాలకు ఇతర కారణాలు కూడా ఉన్నప్పటికీ, వాహన చోదకులు అప్రమత్తంగా ఉంటే ఇటువంటి దుర్ఘటనలను అరికట్టవచ్చు. వాహనాలను నడుపుతున్నవారు తమ అజాగ్రత్త వల్ల ఇతరుల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందనే స్పృహ కలిగి ఉంటే ఇటువంటి దుర్ఘటనలకు తావుండదు. ఇటీవల జరిగిన రెండు ప్రమాదాలూ వాహనాలను వేగంగా నడుపడం వల్ల జరిగాయనే ఆరోపణలు వినబడుతున్నాయి. వాహనం తక్కువ వేగంలో ఉంటే, తప్పిదం ఎదుటి వారిదైనప్పటికీ ప్రమాద స్థాయి తగ్గుతుంది. వీలైతే తప్పించుకునే అవకాశం ఉంటుంది. ఈ విషయమై నిత్యం దూర ప్రాంతాలకు భారీ వాహనాలను నడిపే డ్రైవర్లకు తగిన అవగాహన కలిగించాలె. గత రెండు మూడు దశాబ్దాల కాలంలో రోడ్లను విస్తరించడం దేశవ్యాప్తంగా సాగింది. దీని వల్ల ప్రయాణాలు సజావుగా సాగుతున్నప్పటికీ, ప్రమాదాలు కూడా పెరిగాయి. ప్రపంచీకరణ నేపథ్యంలో మానవుల మనస్తత్వంలో కూడా మార్పు వచ్చింది. జీవితంలో వేగం పెరిగిపోయింది. నగరాలలోనూ, బయట రహదారుల పైనా ప్రమాదాలను గమనిస్తే, ఈ మితిమీరిన వేగం ప్రాణాలను హరిస్తున్నదని తెలుస్తుంది. లారీల వల్ల జరిగే ప్రమాదాలను ప్రత్యేకించి అధ్యయనం చేయాలె. లారీలు వేగంగా ప్రయాణిస్తూ ముందు పోతున్న వాహనాన్ని దాటడానికి ప్రయత్నిస్తున్న క్రమంలో మరో వాహనానికి ఢీకొని ప్రమాదాలు జరుగుతుంటాయి. లారీ డ్రైవర్లకు యజమానుల నుంచి నిర్దిష్ట కాలంలో సరుకులను అందించాలనే ఆదేశాలుంటాయి. దీంతో వారు నగరాలను, రాష్ట్రాలను దాటుకుంటూ రాత్రనక, పగలనక వేగంగా ప్రయాణిస్తుంటారు. ఈ గడువు సమీపించే కొద్దీ వారిపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ ఒత్తిడి, నిద్రలేమి, అలసట వంటి కారణాలతో ఏ మాత్రం పొరపాటు చేసినా ఘోరాలు జరిగిపోతాయి. అనేక మంది జీవితాలు బలైపోతాయి. డ్రైవర్లపై ఒత్తిడి తగ్గించే మార్గాలను పరిశీలిస్తే, లారీల వల్ల జరిగే ప్రమాదాలను అరికట్టవచ్చు. రాజీవ్ రహదారి నిర్మాణంలోనే అనేక లోపాలున్నాయనీ, కనీసం మలుపులను చక్కదిద్దడం కూడా జరుగలేదనే విమర్శలున్నాయి. ఇప్పటి వరకు అధ్యయనాలు జరిగాయి. సభా కమిటీ ఏర్పాటు, నివేదిక సమర్పణ జరిగింది. ప్రమాదం జరిగినప్పుడల్లా రహదారి లోపాలపై చర్చ సాగుతూనే ఉన్నది. తెలంగాణ ఏర్పడిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం దీనిపై దృష్టి సారించింది. అయితే ప్రతి రంగంలోనూ ఉమ్మడి రాష్ట్రం మిగిల్చిన సమస్యలను పరిష్కరించడం హఠాత్తుగా జరిగేది కాదు. నీటి పారుదల, పారిశ్రామిక రంగం, వ్యవసాయం వంటి అనేక రంగాల్లో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు అదర్శంగా నిలువడానికి ప్రయత్నం చేస్తున్నది. రహదారి ప్రమాదాలను అరికట్టడంలో కూడా తెలంగాణను ఆదర్శప్రాయంగా నిలుపడానికి కొన్ని అభివృద్ధి చెందిన దేశాలను స్ఫూర్తిగా తీసుకోవాలె. పారిశ్రామికంగా అభివృద్ధి చెంది సగటున మనకన్నా ఎక్కువ వాహనాలున్న స్వీడన్, నార్వే వంటి దేశాలలో రహదారి ప్రమాదాలను ఎట్లా నియంత్రించగలిగారనేది గ్రహించాలె. అక్కడ ప్రజలలో రోడ్డు ప్రమాదాలు జరగకూడదనే స్పృహ పెరిగింది. వాహనాలలోనూ అనేక మార్పులు చేశారు. బ్రీథ్ అనలైజర్లను వాహనాలలో ఏర్పాటు చేశారు. డ్రైవర్లు చేసే పొరపాట్లను హెచ్చరించే విధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించు కుంటున్నారు. ఇదే రీతిలో రహదారులలో కూడా మార్పులు చేపట్టారు.

## వైస్ ఎంపిపిని పరామర్శించిన వైకాపా నాయకులు

కొయ్యూరు : భర్తవియోగం పొందిన మండల వైస్ ఎంపిపి యాళ్ల రాజేశ్వరిని గురువారం వైసిపి నేతలు ఆమె స్వగ్రామం గదబపాలెం వెళ్లి పరామర్శించారు. ఈ మంగళవారం సాయంత్రం మండలంలోని నడింపాలెం ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు యాళ్ల రాజేవ్వరి భర్త యాళ్ల రామస్వామి గుండెపోటుతో ఆకస్మిక మరణం పొందిన విషయం తెలిసిందే.

దీంతో గురువారం వైసిపి నేతలు చింతపల్లి జెడ్‌పిటిసి, పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పద్మకుమారి, పార్టీ అరకు ప్రధాన కార్యదర్శి బుల్లిబాబు, మాజీ ఎంపిపి ఎం.వెంకటగంగరాజు, గూడెం మండల మాజీ కన్వీనర్ గొర్లె కోటేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు మద్ది గోవర్ధన్‌గిరి, కె.సంతోష్‌కుమార్, వైస్ ఎంపిపిని పరామర్శించిన వారిలో ఉన్నారు. ఆమెకు నేతలు తమ ప్రగాడ సానుభూతిని తెలిపారు.

## చింతపల్లి డిగ్రీ కళాశాల సిబ్బంది ప్రచారం

కొయ్యూరు : ప్రభుత్వం ఇచ్చే స్కాలర్‌షిప్‌లతో పాటుహెచ్‌పిసిఎల్, కాఫీ బోర్డు ద్వారా అదనంగా మరో రూ.15వేల వరకు స్కాలర్‌షిప్ ఇస్తోన్న చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే విద్యార్థులు జాయిన్ అవ్వాలంటూ గురువారం కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది మండలంలో ప్రచారం నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులను కలిసి కళాశాల యొక్క ప్రాముఖ్యతను కళాశాలలో ప్రత్యేకంగా ఉన్న అదనపు సౌకర్యాలను వివరించి కరపత్రాలను పంచిపెట్టారు.

ప్రస్తుతం అడ్మిషన్లు జరుగుతున్నందున విద్యార్థులు డిగ్రీ కళాశాలలో జాయిన్ అయ్యేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మరెన్ని వివరాలకు 8937237444 సెల్ నెంబరుకు సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు.

## ముస్లింల అభ్యున్నతి టిడిపితోనే సాధ్యం

### - నగరంలోని 115 మసీదులకు మంచినీటి కూలర్లు అందించిన మేయరు

అమరావతి : రాష్ట్రంలోని ముస్లిం సామాజిక వర్గం అభ్యున్నతి టిడిపి ప్రభుత్వంతోనే సాధ్యమనీ, చంద్రబాబు సువర్ణ పాలనకు ముస్లింలంతా తోడ్పడాలని నగర మేయరు అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. రంజాన్ పండుగ సౌకర్యాల కల్పనలో భాగంగా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని 115 మసీదులకు మంచినీటి కూలర్లను మేయరు గురువారం పంపిణీ చేసారు. స్థానిక బారాషాహీద్ దర్గాలోని ముసాఫిర్ ఖానాలో జరిగిన ఈ కార్యక్రమానికి రూరల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా మేయరు మాట్లాడుతూ నగరంలోని వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని ఇప్పటివరకూ ఎవ్వరూ చేయని విధంగా అన్ని మసీదుల్లో ప్రత్యేక సౌకర్యాలను కల్పించామని ప్రకటించారు. ఇందులో భాగంగా ఉపవాస దీక్షకుల సౌకర్యార్థం నగరంలోని అన్ని ప్రధాన మసీదులకు కూలర్లు అందిస్తామని ప్రకటించిన విధంగా, పదివేల రూపాయల విలువైన బ్లూస్టార్ కంపెనీ అధునాతన స్వచ్ఛమైన మంచినీటి కూలర్లను నేడు పంపిణీ చేసామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నత ఆలోచనలూ, మున్సిపల్ శాఖా మంత్రి నారాయణల సహకారంతో మత సామరస్యానికి ప్రతీకైన బారాషహీద్ దర్గా అభివృద్ధి పనులూ, రాష్ట్రంలోనే నమూనాగా నిలిచే కోటమిట్ట షాదీ మంజిల్ నిర్మాణం, జెండావీధిలో మైనార్టీ మహిళా కళాశాల ఏర్పాటు పనులను శరవేగంగా పూర్తీ చేస్తున్నామని మేయరు తెలిపారు. అదేవిధంగా విద్యావంతులైన మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు నూతనంగా డైకాసురోడ్డులో ఏర్పాటు చేస్తున్న కంప్యూటరు ఆధారిత స్వయం ఉపాధి కేంద్రం, మహిళల ప్రత్యేక గోషా ఆసుపత్రి, యునాని వైద్యశాలల నిర్మాణాలు పూర్తయితే ముస్లిం సామాజిక వర్గం అభ్యున్నతి అత్యంత సులువుతరం అవుతుందని మేయరు ఆశాభావం వ్యక్తం చేసారు. ముస్లిం మత పెద్దలైన ఇమాం, మౌజన్లకు గౌరవ వేతనాలతో సహా, కొత్తూరు ప్రాంతం సమీపంలో పది ఎకరాల స్థలంలో నాలుగు వందల మందికి ఇంటి నివేసనా స్థలాలను మంజూరు చేయడంలో టిడిపి ప్రభుత్వ చిత్తశుద్ధిని గుర్తించాలని ఆయన కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ మైనార్టీ సంక్షేమ రుణాలను అందించేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నామనీ, దళారీ వ్యవస్థ లేకుండా పారదర్శకంగా పెన్షన్లు అందిస్తున్న ప్రభుత్వం టిడిపి మాత్రమే అన్న సత్యాన్ని ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని మేయరు సూచించారు. రూరల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి సహకారంతో రూరల్ పరిధిలో మరో అత్యంత అధునాతన షాదీ మంజిల్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తామని మేయరు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు అబూబకర్, మౌలానా ఇలియాజ్, నుడా ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ కృష్ణా రెడ్డి, టిడిపి నాయకులు అనూరాధా, ఖాజావలి, కొండ్రెడ్డి రంగారెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, నన్నే సాహెబ్, మొయునుద్దీన్, షంషుద్దీన్, జాకీర్, మౌలానా, సాబీర్ ఖాన్, పాషా మొహిద్దీన్, జహీర్, జంషీద్, అన్ని మసీదు కమిటీల సభ్యులు పాల్గొన్నారు.



*గురువారం సాయంత్రం విశాఖ దక్షిణ నియోజకవర్గం నందు గల శ్రీ షిరిడి సాయి సీతారామ ఆలయం వద్ద జగన్ ఆ భగవంతుడుని ఆరోగ్యం, శక్తిని ప్రసాదించాలని యువజన విభాగం నగర అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఆంధ్ర రాష్ట ప్రజలు పడుతున్న ఇక్కట్లను స్వయంగా తెలుసుకుని వారికీ నేను ఉన్నానంటూ భరోసా ఇవ్వడానికి ఇడుపులపాయ నుండి ఇచ్ఛాపురం వరకు ప్రజాసంకల్ప యాత్ర చేపట్టిన వై.స్ జగన్ మోహన్ రెడ్డి అస్వస్థతకి గురి కావడం చాల బాధాకరమని యువజన విభాగం నగర అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ బాధపడ్డారు. ఆ దేవుని ఆశీస్సులతో, నూతన ఉత్తేజంతో జగన్ మళ్లీ ప్రజల మధ్యలో నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 26వ వార్డు బీసీ సెల్ అధ్యక్షుడు నాగిరెడ్డి, 26వ వార్డు కార్యదర్శి మూర్తి, శ్రీను, అశోక్, చిన్న, శ్రీను రెడ్డి, సీత రెడ్డి, దుర్గా, నానీ, కిరణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.*

## కవి సమయం

### గీతార్థం యిదిగో

- గీత ఒక కల్ప వృక్షము
- అది శ్రీ కృష్ణునిచే నాటబడినది
- వ్యాసునిచే పెంచబడినది
- ఉపనిషత్తులు దాని విత్తనములు
- జ్ఞాన ప్రభోదమే దాని అంకురం
- వివిధ శాస్త్ర రహస్యములు దాని కొమ్మలు
- విషయ విరక్తి, సహనము దాని చిగుళ్లు
- పరమాత్మ యొక్క పద్మముల పాద పద్మముల యందు
- భక్తియే దాని పుష్ప సుగంధం
- మోక్షమే దాని ఫలం
- నీవు దేవునివైపు ఒక అడుగు వేసినచో
- దైవం నీ వైపు పది అడుగులు వేయును
- నీ కర్తవ్యం నీవు చిత్తశుద్ధితో చేసినచో
- దైవం నీవు పొందవలసిన ఫలితం కన్న ఎక్కువే యిచ్చును
- కొండ గుహలోనికి వెళ్లి అది పలుకలేదే అని తలంపకుము
- నీవు ధ్వని చేయి - అది ప్రతధ్వని చేయును
- ధనముతో వస్తువులను కొనగలము
- కాని మనఃశాంతిని కొనలేము
- ప్రలోభాలకు లొంగని మనస్సు ప్రశాంతంగా ఉంటుంది.

... కవితా రచన
శ్రీ స్వామి అప్పాజి భగవాన్
సెల్ నెం: 98486 44336

## పంచాంగం

మాసం : అ. జ్యేష్ట ; తిథి : బహుళ తదియ రా.11.31; పూర్వాషాడ పూర్తి మ.వ.3.09ల 4.55.

శుక్రవారం 01-06-2018

**మేషం** : విద్యార్థులకు దూర ప్రాంతాల్లో ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. నిరుద్యోగులు భేషజాలకు పోకుండా ఏ చిన్న అవకాశం దొరికినా సద్వినియోగం చేసుకోవటం మంచిది. వృత్తుల వారికి అన్ని విధాలా కలిసిరాగలదు. పాతమిత్రుల కలయిక కొత్త అనుభూతినిస్తుంది.

**వృషభం** : వైద్యులకు శస్త్రచికిత్స చేయు నపుడు మెళుకువ అవసరం. ధన వ్యయం, చెల్లింపులలో మెలకువ వహించండి. కాంట్రాక్టర్లు, బిల్డర్లకు నిర్మాణ పనులలో ఊహించని చికాకు లెదుర్కోవలసి వస్తుంది.

**మిధునం** : ఆకస్మికంగా ప్రయాణాలు వాయిదాపడతాయి. స్త్రీలకు ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. భాగస్వామికుల మధ్య కొత్త విష యాలు చర్చకు వస్తాయి. విద్యార్థి నులకు ప్రేమ వ్యవహారాల్లో భంగపాటు తప్పదు. మిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం** : రియల్ ఎస్టేట్ రంగాల వారికి ఊహించని చికాకులు ఎదురవుతాయి. గతంలో నిలిపివేసిన పనులు పునఃప్రారంభిస్తారు. ఖర్చులు పెరిగినా ప్రయోజనకరంగా ఉంటాయి. కోర్టు వ్యవహారాలు, ఆస్తి పంప కాలు ఒక కొలిక్కి వస్తాయి. వ్యాపారాల్లో పెరిగిన పోటీని తట్టుకోవటానికి బాగా శ్రమించాలి. ఆలయాలను సందర్శిస్తారు.

**సింహం** : సాంఘిక, సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మీ పనుల సాను కూలతకు పలుమార్లు తిరగవలసి ఉంటుంది. బ్యాంకు నుంచి పెద్దమొత్తంలో నగదు డ్రా చేసే విషయంలో జాగ్రత్త అవసరం. పాత వస్తువులను కొంటే ఇబ్బందులు తప్పవు.

**కన్య** : రాజకీయ నాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. మీ సమర్థతపై ఎదుటివారికి విశ్వాసం ఏర్పడుతుంది. కొబ్బరి, పండ్ల, పూల, కూరగాయల వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. దుబారా ఖర్చులు అధికం.

**తుల** : రావలసిన ధనం చేతికందడంతో రుణం తీర్చాలనే మీ యత్నం నెరవేరుతుంది. స్త్రీల పట్టుదల వల్ల కుటుంబ సౌఖ్యం అంతగా ఉండదు. దంపతుల మధ్య అన్యోన్యత నెలకొంటుంది. హోటల్, కేటరింగ్ రంగాల్లో వారు పనివారితో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఒకానొక సందర్భంలో మిత్రుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది.

**వృశ్చికం** :నిత్యావసర వస్తు వ్యాపారులకు స్టాకిస్టులకు పురోభివృద్ధి. బంధువుల రాక వల్ల మీరు కొంత అసౌకర్యానికి లోనవుతారు. దైవ సేవా కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటారు. కోర్టు వ్యవ హారాలు కొత్త మలుపు తిరుగుతాయి. మీ మాటే నెగ్గాలన్న పంతం విడ నాడండి.

**ధనుస్సు** : స్త్రీలు కుటుంబ పరిస్థితులతో సర్ధుకుపోవడం క్షేమ దాయకం. నూతన పరిచయాలు మీ పురోభివృద్ధికి నాంది పలుకుతాయి. ధనం ఏ కొంతైనా నిల్వ చేయటం వల్ల సంతృప్తి కానవస్తుంది. ధనం ఏ కొంతైనా నిల్వ చేయటం వల్ల సంతృప్తి కానవస్తుంది. ఉపాధ్యాయులు విశ్రాంతికై చేయు యత్నాలు వాయిదా పడతాయి.

**మకరం** :మనశ్శాంతి కోసం కొన్ని విషయాల్లో సర్దుకు పోవటం క్షేమదాయకం. మీ సంతానం అత్యుత్సాహాన్ని అదుపులో ఉంచటం మంచిది. స్త్రీలకు పనివారితో ఒత్తిడి, చికాకులు తప్పవు.

**కుంభం** : మీ ఏమరుపాటుతనం వల్ల పత్రాలు విలువైన వస్తువులు చేజారిపోయే ఆస్కారం ఉంది. రాజకీయాలలో వారికి ప్రత్యర్థులు పెరుగుతున్నారు అని గమ నించండి. ప్రముఖుల కలయికతో పనులు సానుకూలమవుతాయి.

**మీనం** : ఉపాధ్యా యులకు అదనపు బాధ్యతలు, పనిభారం వంటి చికాకులు తప్పవు. స్త్రీలపై శకునాలు, చుట్టుపక్కల వారి వ్యాఖ్యలు తీవ్ర ప్రభావం చూపుతాయి. కాంట్రాక్టర్లకు రావలసిన బిల్లుల వసూలులో ప్రయాసలను ఎదుర్కొంటారు.


# శ్రీరామచంద్రుడు.. సాక్షాత్తు దేవుడే!

## సంకీర్తన

రాముడు చెడ్డవాడంటూ ఇటీవల కాలంలో కొందరు కొన్ని వితండవాదాలు లేవదీస్తున్నారు. రాముడే కాదు లక్ష్మణుడూ అలాంటివాడేనని కూడా దబాయిస్తున్నారు. రాముడు మంచివాడైతే సీతాదేవిని అడవులెకందుకు పంపించాడని ప్రశ్నకూడా వేస్తున్నారు. వాటన్నిటికీ సమాధానమే ఈ ప్రయత్నం. వాల్మీకిని రామాయణం రాయమని ప్రోత్సహించడానికి వస్తాడు నారదుడు. పంపా తీరంలోని వనంలో హనుమంతుడినిచూసి, ఆయన మాటపై గౌరవంవుంచి, సుగ్రీవుడితో స్నేహంచేసాడు రాముడు. తనకథ, సీత వృత్తాంతం మొత్తం ఆయనకు చెప్పాడు. చెప్పిన తర్వాత, సుగ్రీవుడు రాముడితో అగ్ని సాక్షిగా స్నేహితులయ్యారు. రాముడు వానరుడితో స్నేహం చేశాడంటే అది అతడి సౌశీల్యాతిశయం గురించి చెప్పడమే. గుహుడు హీన జాతి వాడైనా, పురుషుడైనందున అతనితో స్నేహం చేసినందువల్ల రాముడి సౌశీల్యం చెప్పడం జరిగింది. హీన స్త్రీ అయిన శబరితో స్నేహం చేయడంవల్ల రాముడు మిక్కిలి సౌశీల్య వంతుడయ్యాడు. వానరుడైన సుగ్రీవుడితో స్నేహమంటే మీదుమిక్కిలి సౌశీల్యం చూపడం జరిగింది. శ్రీరామ చంద్రుడు ప్రశస్తమైన ధర్మజ్ఞానం గలవాడు. చేసిన ప్రతిజ్ఞ తప్పనివాడు. దానధర్మాలు, స్వాశ్రీతరక్షణ వల్ల లభించి నయశస్సు, శత్రువులను అణచినందున వచ్చిన కీర్తిగలవాడు. సర్వజ్ఞుడు. బ్రహ్మజ్ఞాన సంపన్నుడు. ఆత్మతత్వం ఎరిగినవాడు. విష్ణువుతో సమానుడు. లోకాలను పాలించ సమర్థుడు. ప్రాణికోటిని రక్షించాలన్న కోరికున్న వాడు. ధర్మాన్ని తానాచరిస్తూ, ఇతరులతో ఆచరిం పచేసేవాడు. అలా వచ్చిన నారదుడిని, గుణవంతుడు, అతివీర్యవం తుడు, ధర్మజ్ఞుడు, కృతజ్ఞుడు, సత్యశీలుడు, సమర్థుడు, నిశ్చలసంకల్పుడు, సదాచార సంపన్నుడు, సమస్త ప్రాణులకు మేలు చేయాలన్న కోరి కున్నవాడు, విద్వాంసుడు, ప్రియదర్శ నుడు, ఆత్మ వంతుడు, కోపాన్ని స్వాధీనంలో వుంచుకున్న వాడు, ఆశ్చర్యకరమైన కాంతిగల వాడు, అసూయ లేనివాడు, రణరంగంలో దేవదానవులను గడ-గడలాడించ గలవాడు ఎవరైనా వున్నారా ఈ భూలోకంలో? అని పదహారు ప్రశ్నలు వేస్తాడు వాల్మీకి. నారదుడు ఆ ప్రశ్నలకు సమాధానం చెప్తాడు. బాల్యంలోనే శ్రీరాముడు గుహుడు లాంటి (నీచ) జాతి వారితో సహవాసం చేయడంతో, ఆయన గుణ వంతుడు అయ్యాడు. తాటకాది రాక్షసులను చంపి వీర్యవంతుడు అయ్యాడు. గురువాజ్ఞ మీరక పోవడం-జనకాజ్ఞ జవదాటక పోవడం-పరశు రాముడిని చంపక పోవడం లాంటివి ఆయన ధర్మజ్ఞుడు అని తెలుపుతాయి. అయోధ్య కాండ వృత్తాంతమంతా శ్రీరాముడిని సత్యవాది గా-దృఢవ్రతుడిగా - సచ్చరిత్రుడుగా తెలుపుతుంది. విభీషణ శర ణాగతి ద్వారా రాముడి ఆత్మవంతుడి లక్షణాన్ని బయటపెడుతుంది. ఇంద్రజిత్తుపై కోపించక పోవడం, చేజిక్కిన రావణుడిని విడిచిపెట్టడం, రాముడి జితక్రోధత్వాన్ని తెలుపుతుంది. విరోధైన రావణుడిని మెచ్చు కోవడమంటే రాముడికి అసూయలేదనే కదా. ఇలానే రాముడు కాంతియుక్తుడనీ-భయం కరుడనీ పలు సందర్భాల్లో అర్థమవుతుంది.

వాల్మీకి శ్లాఘించిన గుణాలు అసమానమైనవి. ఒక్కో గుణంలో అంతర్లీనంగా ఇంకొన్ని వుండడంతో అవి అనేకమయ్యాయి.

మనుష్యమాత్రులందు ఇవి కనపడవు. ఇట్టి సుగుణ సంపత్తికలవాడు, ఇక్ష్వాకుల మహారాజు వంశంలో, రామా రామా రామా, అని లోకులు పొగిడే రామచంద్రమూర్తి అనే పేరుగలాయన మాత్రమే. అతివీర్యవంతుడాయన. అసమానమైన-వివిధమైన-విచిత్రమైన శక్తిగలవాడు. సర్వం తెలిసినవాడు. నీతే ప్రధానం ఆయనకు. పరులకు హితమైన, ప్రియమైన మాటలు చెప్తాడు. శ్రీమంతుడు. ఎవరిపై శత్రు భావం లేకపోయినా, తనను ఆశ్రయించిన వారిని ద్వేషిస్తే, వారిని నాశనం చేసే వాడు. ఎత్తైన మూపురాలున్నవాడు.



31 vsp 05.qxd

శ్రీ లక్ష్మీనరసింహ భవన నిర్మాణకార్మిక సంఘం తరపున

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



సింహాచలం : 72వ వార్డు పరిధి కుమ్మరివీధికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు శ్రీకాకుళం రాంబాబు (30) ప్రమాదవశాత్తు మంగళవారం భీమసింగి గోస్తనీనదిలో మునిగి మృతిచెందగా మృతుని అంత్యక్రియల నిమిత్తం సీఐటియూ సింహాచలం సంఘం వారు 2 వేల రూపాయలను మృతుని కుటుంబాన్ని కలిసి ఆయన భార్యకు అందజేశారు ఈ కార్యక్రమంలో గోపాలపట్నం సీ ఐ టి యూ జోన్ ఉపాధ్యక్షుడు ముద్దాడ వర్రప్రసాద్‌రావు, పి.సత్యన్నా రాయణ సింహాచలం భవన నిర్మాణ కార్మిక సంఘం అద్యక్షులు ఎం రామునాయుడు జి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు వర్రప్రసాద్ మాట్లడుతూ భవన నిర్మాణ బోర్డు నుంచి రావలసిన అన్ని రకముల బెనిఫిట్స్ వచ్చేటట్లు చేస్తామని తెలిపారు.

## జ్ఞానధారలో విద్యార్థులకు క్రీడలు, యోగ

వేపాడ : మండలంలోని బక్కునాయుడుపేటలో గలబ్రిడ్జి స్కూల్‌లో నిర్వహిస్తున్న జ్ఞానధార కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు, యోగాపాఠాలను బోధిసున్నారు. క్రీడలు, యోగా అంశాలకు సంబంధించి వ్యాయామ ఉపాధ్యాయిని కనకలక్ష్మి, సిఆర్‌పి సునంద తదితరులు తెల్లవారు జాము 5 గంటలకు ముందే విద్యార్థులందరినీ నిద్రలేపి ఆయా అంశాలను వారిచే ప్రదర్శింపచేయిస్తున్నారు. క్రీడలకు సంబంధించి కబడ్డీ, ఖోఖోలతో పాటు యోగాపాఠాల బోధిస్తున్నారు. చక్కటి భోజనం, వసతి సౌకర్యాలతో పాటు గుణాత్మక విద్యను అందిస్తూ జ్ఞానధార కార్యక్రమం ద్వారా డి1, డి2 విద్యార్థులను ప్రగతిపథంలో నడిపించి,10వతరగతిపరీక్షల్లో రాణించేలా చేస్తామని ఉపాధ్యాయులు అంటున్నారు.

## చంద్రబాబు పాలన అవినీతిమయం

### చంద్రబాబు ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.సురేష్‌రెడ్డి

విశాఖపట్నం : విశాఖ నగర బిజెపి కార్యాలయంలో గురువారం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎన్.సురేష్‌రెడ్డి పత్రికా విలేకరుల సమావేశంలో చంద్రబాబు ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. సురేష్ రెడ్డి మాట్లాడుతూ మహానాడు మూడురోజుల కార్యక్రమంలో ఆత్మస్తుతి - బిజెపి నిందగా సాగింది అని దుయ్యబట్టారు. పాలన గాలికొదిలేసి గుజరాత్ ఎన్నికలలో కాంగ్రెస్‌తో జతకట్టి 300 కోట్లు కాంగ్రెస్ ఎన్నికల ఖర్చులకిచ్చి నీతితప్పారు. ఇటీవల జరిగిన కర్ణాటక ఎన్నికలలో బిజెపికి ఓటు వేయొద్దని పిలుపునిచ్చి అభాసు పాలయ్యారు చంద్రబాబు అని ఎద్దేవా చేసారు. కాంగ్రెస్‌తో చేతులు కలిపి నీచ రాజకీయానికి తెరలేపారు చంద్రబాబు. దేశంలోనే అత్యంత అవినీతిపరులు తండ్రీకొడుకులు అని ప్రజ లకు అర్థం అయ్యింది. వారిమీద ఉన్న ప్రజావ్యతిరేకతను కేంద్ర ప్రభుత్వం మీదకు నెట్టేసి పబ్బం గడుపుకోవాలని చూస్తున్న చంద్రబాబు నీచ రాజకీయం ప్రజలకు అర్థమయ్యింది మీకు ఎవరూ ఓటు వేయరు అని చెప్పారు. తిరుమల తిరుపతి దేవ స్థానంలో చంద్రబాబు ప్రభుత్వంపై వస్తున్న ఆరోపణలపై విచారణ జరిపించి ప్రజలకు సమాధానం చెప్పడం మానేసి రమణదీక్షితులపై ఎదురుదాడికి దిగడం చంద్రబాబు దిగజారుడుతనంకి నిదర్శనం అని చెప్పారు. టిడిపికి ఓటువేస్తే కాంగ్రెస్ కి వేసినట్టే అని చెప్పారు..అమరావతి పేరుతో అంతులేని దోపిడీ చేసారు చంద్రబాబు అతని అనుచరులు అని తెలిపారు.. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గసభ్యులు సుబ్బరామిరెడ్డి, నగర ప్రధాన కార్య దర్శులు అప్పలకొండ యాదవ్, రవీంద్రరెడ్డి, కేశవకాంత్ పాల్గొన్నారు.

## సూర్రెడ్డి మృతికి టిఎస్సార్ సంతాపం

విశాఖపట్నం: మాజీ శాసనసభ్యులు, వుడా మాజీ ఛైర్మన్ టి.సూర్యనారాయణరెడ్డి మృతి పట్ల రాజ్యసభ సభ్యులు డాక్టర్ టి.సుబ్బరామిరెడ్డి ప్రగాఢ సంతాపం తెలిపారు. రాజకీయాల్లో తనకంటూ ఓ ప్రత్యేక ముద్ర వేసుకున్న సూర్రెడ్డి, పేదల గుండెల్లో మహనీయుడిగా నిలిచారన్నారు. ఎమ్మెల్యేగా, వుడా ఛైర్మన్‌గా సూర్రెడ్డి నగరాభివృద్ధికి ఎంతో కృషి చేశారని టిఎస్సార్ గుర్తు చేశారు. కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి సూర్రెడ్డి చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. సూర్రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

## ఘోషా ఆసుపత్రిలో అన్నా కేంటిన్ వద్దనడం తగదు

విజయనగరం : ఎంసిహెచ్ ఘోషా ఆసుపత్రి ప్రాంగణంలో అన్నా కేంటిన్ వద్దని లోక్‌సత్తా నాయకులు చేస్తున్న పోరాటాన్ని ఆసుపత్రి అభివృద్ధి సంస్థ చైర్మన్ డా.వి.ఎస్.ప్రసాద్ తప్పుపట్టారు. మహిళలకు రక్షణ కరువు అవుతుందన్న వారి అపోహ వారి అవగాహన రాహిత్యానికి నిదర్శనమని అన్నారు. అన్నా కేంటిన్ నిర్మాణం ఘోషా ఆసుపత్రి భద్రతా వలయానికి బయట ఉన్నదన్న విషయాన్ని గుర్తు చేశారు. అన్నా కేంటిన్ మధ్యాహ్నం పూట మాత్రమే రూ.5లకు భోజనం సరఫరా చేయబడుతుందని, బయట వారైనా ఉపయోగించుకోవచ్చునన్నారు. కానీ ఘోషా ఆసుపత్రి లోనికి రావాలంటే కట్టుదిట్టమైన నిబంధనలన దాటుకొని రావల్సి ఉంటుందన్నారు.

# రెండు కోట్లు మొక్కలతో...వనం-మనం..

జిల్లా కలెక్టర్ డా. ఎం.హరిజవహర్‌లాల్



విజయనగరం: ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ డా. ఎం.హరిజవహర్‌లాల్ అన్నారు. వనం-మనం కార్యక్రమంలో రెండు కోట్ల మొక్కలు నాటాలని ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరంలో వనం-మనం కార్యరకమంపై అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాఖల వారీగా మొక్కల సరఫరాకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. కళాశాలల్లో లక్ష మొక్కలు, పాఠశాలల్లో 50 వేలు, బి.సి.సంక్షేమ శాఖ ద్వారా 50వేలు, సాంఘీక సంక్షేమ శాఖ ద్వారా 50 వేలు, గిరిజన సంక్షేమ శాఖ , ఐటిడిఎ పరిధిలో ఐదు లక్షల మొక్కలు నాటాలని ఆదేశించారు. వసతి గృహాలు, పాఠశాలల్లో నాటిన మొక్కల సంరక్షణ బాధ్యత విద్యార్థులకు అప్పగించాలని తెలిపారు. మొక్కలు నాటడమే కాదు, వాటిని బతికించడం ముఖ్యమని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో రోడ్లకు ఇరువైపుల అవెన్యూ ప్లాంటేషన్‌వేయాలని, ప్లాంట్ లవర్స్‌కు మొక్కలు ఉచితంగా సరఫరా చేయాలని అటవీ వాఖ అధికారులను ఆదేశించారు. దేవాలయాలు, ఎండోమెంట్స్ భూములలో పెద్దఎత్తున మొక్కలు నాటాలని, అన్ని ప్రభుత్వ కార్యాలయాలో ఆవరణలో మొక్కలు నాటాలని,చెట్టు లేని కార్యాలయాలు మనుష్యులు లేని కార్యాలయాలతో సమానమని చెప్పారు. నాటిన మొక్కలను సంరక్షించి ట్రీగార్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు.

సంక్షేమ వసతి గృహాల్లో, పాఘశాలల్లో పండ్ల మొక్కలు పెంచాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి, డిఆర్ఓ ఆర్.శ్రీలత, ఆర్డీఓలు జె.మురళి, సుదర్శన దొర, డిఎఫ్ఓలు వేణుగోపాల్, జెడ్పీ సిఇఓ వేంకటేశ్వర్లు, ఉద్యానవన శాఖ ఉప సంచాలకులు పిఎన్‌వి. లక్ష్మీనారాయణ, జిల్లా పంచాయితీ అధికారి వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పాచిపెంట మండల పరిషత్‌లో ప్రజా పనుల నత్తనడక




పాచిపెంట : పాచిపెంట మండల పరిషత్‌లో ప్రజా పనులు నత్తనడకన సాగుతున్నాయి. పరిపాలన పరంగా కార్యాలయంలో అవసరమైన సిబ్బంది కొరత ఇందుకు తర్కనంగా ఉంది. ముఖ్యంగా స్వచ్ఛభారత్ పథకం కింద మండలంలో గల 28 గ్రామ పంచాయతీల పరిధిలో ఓడిఎఫ్ విధానం కింద సంపూర్ణ బహిరంగ మలవిసర్జన లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకుగాను మునుపటి జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్మించిన వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మాణ పథకం పక్కదారి పట్టిన విషయం పాఠకులకు విధితమే. తాత్కాలిక ఉద్యోగి మొదలుకొని అన్ని స్థాయిల్లో కార్యాలయ సిబ్బంది, క్షేత్రస్థాయి సిబ్బంది తమతమ చేతివాటం ప్రదర్శించి నిదులు గోల్‌మాల్‌కి పాల్పడిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో ఎంపిడిఓతో పాటు జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన బాలకృష్ణ సస్పెన్సన్‌కి గురికాగా ఎంపిడిఓ జిల్లాపరిషత్ నుండి వి.కామేశ్వరరావు బాధ్యతలు చేపట్టారు. అయితే కార్యాలయంలో పూర్తిస్థాయిలో దస్త్రాలు తయారి పరిశీలన వంటి పనులకు సంబంధించి కార్యాలయం పర్యవేక్షకుడు పోస్టు గత కొన్నేళ్లుగా భర్తీ కాలేదు. అలాగే ఎగ్జిక్యూటివ్ పోస్టు అయిన ఇఓ పిఆర్‌డి పోస్టు కూడా గత కొంతకాలం ఖాళీగానే ఉంది. గత నెలలో కేవలం నెలరోజులు కాలంలో పదవి విరమణ చేయనున్న వ్యక్తిని ఇఓపిఆర్‌డిగా నియమించి ఆయన నెలరోజులు కళ్లుమూసుకుని పదవి విరమణ గావించారు. అయితే మరుగుదొడ్ల అవకతవకల్లో తనచేతివాటం చూపి నగదు చెల్లింపులు, చెక్కులు పంపిణీలకు సిద్ధపడిన అభియోగాలు నెత్తినవేసుకున్న జూనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ ఇంటిదారిపట్టడంతో కేవలం ఒక సీనియర్ అసిస్టెంట్, ఒకటైపిస్టుతో మండల పరిషత్ పాలన మమ అనిపిస్తు సాగిస్తున్నారు. ప్రస్తుతం ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టిన కామేశ్వరరావుకి తుఫాన్ అనంతరం ప్రసాంతత మాదిరిగా ఉంది. అయోమయంతో కొంతకాలం అవగాహన కల్పించుకోవాల్సి ఉంది. అందువల్ల పనులకు తీవ్ర విఘాతం కలుగుతుంది. ముఖ్యంగా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులు తమకు బిల్లులు ప్రసాదించండి అంటే అలాంటి విషయాలు తమవద్ద చెప్పవద్దని మరుగుదొడ్లుపై సమగ్ర పరిశీలన దర్యాప్తు పూర్తి అయిన తర్వాత ఎవరికైన బిల్లులు చెల్లింపు జరుగుతుందని ఎంపిడిఓ బదులిస్తున్నారని లబ్ధిదారులు చెబుతున్నారు. అయితే దొంగలు దోచుకున్న మాదిరి స్వయంగా లబ్ధిదారులు తమతమ మరుగుదొడ్లు నాణ్యత ప్రమాణాలతో కొంత చేతిమొత్తం కలిపి నిర్మించుకోగాఈ అసలుకే మోసం వచ్చినట్లు వారికి బిల్లులు చెల్లించినట్లు రికార్డులు చేపడంతో వారంతా ఆందోళనకు గురవుతున్నారు.

## త్వరలో నర్సీపట్నంలో సమాచార హక్కుపై భారీ సభ




మాట్లాడుతున్న సమాచార వేదిక రాష్ట్ర కార్యదర్శి వై.మాకిరెడ్డి

నర్సీపట్నం : త్వరలో నర్సీపట్నంలో సమాచార హక్కుపై భారీ సభ నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామని సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి వై.మాకిరెడ్డి అన్నారు. గురువారం సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక డివిజన్ మండల బాధ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాకిరెడ్డి మాట్లాడుతూ డివిజన్‌లో 10 మండలాల్లో గ్రామసభలు నిర్వహించి ఆగస్టు 15 నాటికి నర్సీపట్నంలో భారీ సభ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. దీని కోసం పౌర పరిపాలనా కమిటీని ఎంపిక చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆ కమిటీ ఆధ్వర్యంలో ఎంపిక కాబడ్డ ప్రజాప్రతినిధులను, అధికార ప్రభుత్వ ఉద్యోగులచే ప్రజల పనులు చేసి పెట్టే విధంగా భారీ ప్రజా ఒత్తిడి పెంచే స్వార్థం, అవినీతిని అంతమొందించే విధంగా డివిజన్ పరిపాలనలో మార్పులు ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జక్కు నర్సింహమూర్తి, నర్సీపట్నం మండలం నుండి కన్నూరు సన్యాసినాయుడు, మాకవరపాలెం మండలం నుండి బత్తుల రవిశేఖర్, గొలుగొండ మండల నుండి కొరుప్రోలు కృష్ణ, దాలిబోయిన అర్జున్ పాల్గొన్నారు.

## తొలకరిని పలకరించిన వర్షపు జల్లులు

పాచిపెంట : పాచిపెంట పరిసర ప్రాంతాల్లో గురువారం ఉదయం ఒకమోస్తారు వర్షం కురిసింది. గత నాలుగైదు రోజులుగా విపరీతమైన ఎండలవేడి ఉక్కపోతకు గురై విలవిల్లాడుతున్న ప్రజలకు గురువారం పడినవాన చినుకులు సేదతీర్చాయని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఉండగా జూన్ మాసంతో ప్రారంభమైన తొలకరి రైతుల మోములో ఖరీఫ్ సీజన్ వ్యవసాయ పనులు శ్రీకారం పలికినట్లు భావిస్తున్నారు. ఈ సంవత్సరం మార్చి, ఏప్రిల్, మే మాసాల్లో అడపాదడపా కురుస్తున్న వానలు కారణంగా ప్రజలకు వేసవితాపం కొంతవరకు తగ్గినట్లుగా చెప్పాలి.

## పెంచిన డీజిల్, పెట్రోల్ ధరలు జీఎస్టీలోకి తేవాలి




విజయనగరం : భారీగా పెంచిన డీజిల్, పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పెంచిన డీజిల్, పెట్రోల్ ధరలు జిఎస్టీ పరిధిలోకి తేవాలని గురువారం ఎఐటియుసి నాయకులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డీజిల్, పెట్రోల్ ధరలపై నియంత్రణ ఎత్తివేసి ఆయిల్ కంపెనీలకు ధరలు పెంచుకునే అవకాశాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్‌చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పడిన తరువాత డీజిల్, పెట్రోల్నిఇత్యవసర వస్తువుల ధరలపై ప్రభుత్వ నియంత్రనను ఎత్తివేసి ప్రజలపై భారీగా ఆర్థికభారాన్ని మోపాయన్నారు. ఆయిల్ ధరలుపెంచి ప్రభుత్వ ఖజానాను నింపుకొని పేద, సామాన్య ప్రజలపై బారాలువేసే ఈ ప్రభుత్వ విధానాలను త్రిప్పికొట్టేందుకు ఆటో డ్రైవర్లు, మోటారువాహన కార్మికులు ఐక్యంగాపోరాడాలన్నారు.

## పాముకాటుకు వ్యక్తి మృతి

రావికమతం : మండలంలోని గర్నికం గ్రామానికి చెందిన పిల్లి బాబురావు(50) పాటు కాటు వేయడంతో మృతి చెందాడు. గురువారం రాత్రి 7.30 ప్రాంతంలో ఇంటికి వెళుతుండగా దారిలో పాము కాటు వేసింది. ఇది గమనించక బాబురావు ఇంటికి వెళ్లిపోయి నిద్రించాడు. రాత్రి 11గంటల ప్రాంతంలో అపస్మారక స్థితిలో చేరడంతో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమద్యలో మృతి చెందాడు. బాబురావుకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

## గ్రామాల్లో తాగునీటి ఎద్దడి చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న ఎంపీపీ శింగంపల్లి సన్యాసిదేముడు


నాతవరం : గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని నాతవరం ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ అధికారులు గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా చూడాలన్నారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ యాదగిరీశ్వరరావు, తాండవ రిజర్వాయర్ చైర్మన్ కొండబాబు, ఆసు పత్రి కమిటీ చైర్మన్ కాశపు అప్పారావు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## వాహనదారులపై కేసులు నమోదు

యలమంచిలి రూరల్ : నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే వాహన చోదకు లపై పట్టణ పోలీసులు కేసులు నమోదు చేశారు. యల మంచిలి పట్టణ ఎస్సై నారాయణరావు నేతృ త్వంలో సిబ్బంది జాతీయ రహదారిపై పెదపల్లి వద్ద తనిఖీలు నిర్వహించారు. హెల్మెట్, లైసెన్సు, ఇతర రికార్డులు లేని వాహనదారులపై ఎస్సై కేసులు నమోదు చేశారు. రికార్డులు లేకుండా వాహనాలు నడిపేవారిపై హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు తోలే వారిపై చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

# అస్థిమూల పంజరాలు... ఆర్తారావ మందిరాలు



బాధితుడు
జి.వి.జె.మోహన్‌రావు

విజయనగరం: ఆదరణ, చేయూత, విభిన్న ప్రతిభా వంతులను గుర్తించి ఇచ్చిన సదరన్ పత్రాలు ఇవేం వికలాంగులకు లేదా విభిన్న ప్రతిభావంతులకు అక్కరకు రావటం లేదు. ముఖ్యంగా అంధుల విషయంలో ప్రభుత్వం చూపిస్తున్న నిర్లక్ష్యం వారి జీవితాలపై విరక్తిని, విసుగును కల్గిస్తున్నాయని పలువురు అంధులు వాపోతున్నారు. ప్రతీసోమవారం కుంటుకుంటూ, కాళ్ళీడ్చుకుంటూ, వేరొకరిసాయంతో వచ్చిన అలాంటి వారి వినతులు అధికారులు పరిశీలించినా... ఆచరణకు నోచుకోవటం లేదు. కారణం...వృద్ధులు, అంధుల విషయానికి వస్తే ఇది ఎంతో దారుణంగా తయారైంది. రేషన్ అందదు. బయోమెట్రిక్‌లో వేలు ముద్రలు పడవు. కళ్ళు కన్పించని వారికైతే ఐరీష్ కూడా ఉందడు. మరి వారి సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు కన్పించక చాలామందిని బిచ్చగాళ్ళగా...వేరొకరిపై ఆధారపడే పరిస్థిని కల్పిస్తున్నారు. దీనికి ఎవరినీ బాధ్యులు చేయలేని గత్యంతర స్థితిలోకి నెట్ట బడుతున్నారు. విజయనగరం జిల్లాకు ఇటీవల జాయింట్ కలక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న వెంకటరమణారెడ్డి ని విలేఖరులు ప్రశ్నించగా వీరి విషయం సీరియస్‌గానే తీసుకుంటున్నామని అన్నారు. అయితేవాస్తవానికి వారి అంశంపై ప్రభుత్వమే మీనవేషాలు ఎక్కపెడుతోంది. ఉదాహరణకు ఒక వృద్ధుడిని తీసుకుంటే..లేదా 50 ఏళ్ళు పనిచేసిన ఒక కార్మికుడిని తీసుకున్నా, వారి బయోమెట్రిక్‌కు వేలుముద్రలు పడవు. కారణం వయస్సురీత్యా వచ్చిన మార్పులు, లేదా పని, వృత్తి ద్వారా వచ్చిన మార్పుల వల్ల వేలిముద్రలు అరిగిపోతాయి. అదే వారిలో అంధులు ఉన్నారంటే ఇకవారికి ఏ సంక్షేమ పథకం అందదు. చివరిదశలో.. పండుటాకులా రాలిపోవలసిందే!. ఈ విషయాన్నే విజయభాను ప్రతినిధి గుమ్ములూరి వేంకట జగన్మోహన్‌రావు అనే (75) ఏళ్ళ ఒక అంధుడని ప్రశ్నించగా... అతని జీవితగాధను తెలిపారు. మొదట్లో పింఛను ఇచ్చారు. నాకు కన్పించకపోవటం వల్ల నేను వారిదగ్గరకే వెళ్ళేవాడిని వయోభారంతో వెళ్ళలేకపోతే ఆ నెల మరి లేదు. మరుసటినెల వెళ్ళినా ఎప్పుడు ఇచ్చారో తెలీసీది కాదు. అయిపోయిందని తెలిపారు. చివరకు నాకు పింఛను రాకుండా మీకు కాన్సిల్ అయిందన్నారు. ఇక బయెమెట్రిక్ విధానంలో రేషన్‌కార్డు ఇచ్చారు. ఒక నెల, రెండు నెలలు తర్వాత వేలుముద్రలు పడటం లేదని దానిని కాన్సిల్ చేశారు. ఆధార్‌కార్డు ఇచ్చారు. దానికి నెండరు మరలా అనుసంధానం కాలేదన్నారు. ఇక ఎమ్మెల్యేలు, అధికారులు, ప్రభుత్వ సిబ్బంది నాపై జాలిచూపటమే కానీ, ఏ పథకం నాకు అందలేదు. సరే! పిఎంఇవై పథకంలో ఇల్లు ఇస్తానన్నారు. చివరికి వచ్చింది, రాలేదు అంటూ ఐదుసార్లు తిప్పారు. 500 రూపాయలు కట్టమన్నారు. కట్టాను. అయినా కొందరు పార్టీ కౌన్సిలర్లు అయిదువేలు అడిగారు. లేదంటే నువు ఇక్కడలేవని రాస్తాం అన్నారు. సరే! మీ ఇష్టం నాకు స్థోమత లేదన్నాను. ఇల్లు రాలేదు. కారణాన్ని బాగానే చెప్పారు. నీకు ఆధార్‌పడదు కదా అని వారే వెక్కి రించారు. గట్టిగా అడిగేసరికి కావాలంటే చూడు అని కానీ నెంబరు టాలీకావటం లేదని వెనక్కు పంపించారు. ఈ విషయమై సోమవారం మీకోసంలో నా పరిస్థితి చెబితే అక్కడ గ్రీవెన్సీ తీసుకోలేదు. కానీ జాయింట్ కలక్టర్‌ను కలిసాను. వారు మరలా ఈ-సేవకు పంపించారు. అక్కడ సివైఎంసి చేస్తారని చెప్పారు. అక్కడకు వెళ్ళాను. అమరావతి నుంచి రావలసిన ఆ లైన్ కట్ అయింది.

### అక్కరకు రాని బయోమెట్రిక్

మేమేం చేయలేమని తలలు అడ్డంగా ఊపారు. ఇక చేసేదిలేక వెనుదిరిగాను. నాలాంటివారు ఇంకా చాలామంది ఉన్నారని చెప్పారు. అంటే రోజురోజుకూ మా పరిసిత్థిని దిగజారుస్తున్నారు. మాకు ఆదరణలేదు, చేయూత లేదు. ఈ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రే తేల్చాలని చెబుతున్నారు. వారి దగ్గరకు వెళ్ళే ఓపిక, వయసు, మా బాధలు చెప్పుకునే అవకాశం ఉండదు కదా! అదీ వారి సమాధానం. గత ఐదేళ్ళగా తిరుగుతున్నా ఇదే వైనం. ఇదే ప్రహసనం. మేం అందరిలా మారలేం. వారెవరూ మాకోసం ఏం చేయలేరు? అంతేనా! అన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి ఇలాంటి వారికోసం ఆలోచించి ఏదైనా ప్రత్యాన్నమయం ఆలోచించాలని కోరుతున్నారు.

# పదవీ విరమణచేసిన భైరవమూర్తికి సత్కారం

## అనుకున్న లక్ష్యాలను నెరవేర్చేందుకు కృషి : మంత్రి మల్లాడి

యానాం : వివిధ శాఖలలో సేవలు అందించి ఉద్యోగ పదవీ విరమణచేసిన గెడ్డం భైరవమూర్తి ఆయన సతీమణి రమణమ్మలను పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు, ప్రజా పనులశాఖ అధికారులు ఘనంగా సత్కరించారు. గురువారం సాయంత్రం స్థానిక ప్రజాపనులశాఖ కార్యాలయంలో ఇఇ రాందాసు అధ్యక్షతన పదవీ విరమణ సభకు మల్లాడి క్రిష్ణారావు ముఖ్య అతిధిగా విచ్చేసి సత్కరసభను ఉద్దేశించి మాట్లాడారు. పుదుచ్చేరి రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి పనులు అమలలులో ప్రజాపనుల శాఖ అధికారులు చిత్తశుద్ధితో కృషిచేయడంవలనే యానాం ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. క్రింది స్థాయినుండి పైస్థాయి అధికారుల వరకు పనులు చేయించడంలో మంచి నేర్పర్లు అన్నారు. అయితే పుదుచ్చేరిలో జరిగే రివ్యూ సమావేశాలలో అభివృద్ధి పనులు ప్రజెంటేషన్ చేయడంలో కొందరు విఫలమవుతున్నారని దీనిపై పైఅధికారులు వ్యతిరేకించినప్పుడు తాను యానాం అధికారులకు వత్తసు పలికి వారిచేసే విధానాన్ని వివరించడం జరిగిందన్నారు. ప్రజేంటేషన్ చేసేటప్పుడు అధికారులకు అర్ధమయ్యేలా వివరించాలన్నారు. ఏ ఒక్కరినీ విమర్శించాలన్న ఉద్దేశ్యం తనకు లేదన్నారు. ప్రజాపనుల శాఖలో పనిచేసే ఉద్యోగులకు వేతనాలు పెంచేందుకు మంత్రి వర్గ సమావేశంలో మట్లాడటం జరిగిందన్నారు. వందల కోట్లు నిధులు యానాంకు తీసుకురావడం జరుగుతుందని ఆ పనులు పూర్తి అయితే మరో 200 కోట్ల నిధులు తీసుకురావడానికి ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేయడం జరిగిందన్నారు. యానాంలోని జూన్ 6 న జరగనున్న తన పుట్టినరోజు వేడుకలలో పేదలకు ఆర్థిక సహాయం చేయడానికి అన్ని ఏర్పాట్లుచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులను ఆహ్వానించినట్లు తెలిపారు. పదవీ విరమణ చేస్తున్న భైరవసామి 28 సంవత్సరాలు సర్వీసు పూర్తిచేసుకొని బాధ్యతల నుండి వైదొలగుతున్నప్పటికీ సమాజంలోని ప్రజలకు సేవలు అందించేలా కృషిచేయాలని ఆయనకు, కుటుంబ సభ్యులకు చేదోడువాదోడుగా నిలిస్తానన్నారు. ఈ పదవి విరమణ సభ కుటుంబ సభ్యులతోను, స్నేహితులతోను. ఉద్యోగులతోను కలిసి మట్లాడే అవకాశం కలిగిందని ఆయన సంతోషం వ్యక్తంచేశారు. ఈ సభలో ఎఇ దార్ల సుబ్బరాజు, జెఇ ఎంవై హుసేన్, కాలనాగరాజు, పి. భాస్కరరావు, భగవాన్, పలువురు ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన బాస్కెట్ బాల్ శిక్షణా తరగతులు

### క్రీడాకారులకు సర్టిఫికెట్స్, మెమెంటోలు అందజేసిన మున్సిపల్ ఛైర్మన్ గణేష్



అమలాపురం : అమలాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బాస్కెట్ బాల్ వేసవి శిక్షణా తరగతుల ముగిసాయి. గురువారం కేజీకే, కేపీఆర్ అసోసియేషన్ అధ్యక్షుడు రేకపల్లి శ్రీనివాసమూర్తి అధ్యక్షతన జరిగిన ముగింపు సభకు మున్సిపల్ ఛైర్మన్ చిక్కాల వినాయకరావు (గణేష్) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఛైర్మన్ గణేష్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ ఛైర్మన్ కుడుపూడి సూర్యనారాయణ రావును ప్రత్యేకంగా అభినందించారు. శిక్షణ పూర్తిచేసుకున్న బాల బాలికలకు సర్టిఫికెట్స్, మెమెంటోలను ఛైర్మన్ చేతులు మీదుగా అందజేసారు. ఈ సందర్భంగా అసోసియేషన్ శిక్షణ ఇచ్చిన పిఇటి ఆకుల ఉమామహేశ్వర రావుకు, మున్సిపల్ ఛైర్మన్ గణేష్‌లను ఘనంగా సత్కరించారు.

కుడుపూడి సూర్యనారాయణ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కోనసీమ ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు చీకురుమెల్లి కిరణ్‌కుమార్, అల్లవరం ఎస్ఐ ప్రశాంత్ కుమార్, చప్పిడి శోభన్‌బాబు, యనమ దల కరుణాకర్, పచ్చిగోళ్ళ శ్రీనివాసరావు, కుడుపూడి త్రినాధ్, అల్లాడ వెంకటరమణ, మున్సిపల్ కౌన్సిలర్లు ఆశెట్టి ఆదిబాబు, వాసం శెట్టి సత్యం, మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు చెల్లుబోయిన శ్రీనివాసరావు, గంపల సత్య ప్రసాద్, సంసాని బులినాని, వస్కా ఏడుకొండలు, విత్తనాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## యానాం సమస్యలపై కేంద్ర మంత్రులతో మంత్రి మల్లాడి భేటి

### నిధుల విడుదలకు మంత్రుల అంగీకారం

యానాం: కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరి, యానాం సమస్యలపై కేంద్ర మంత్రులతో పుదుచ్చేరి ఆరోగ్య, క్రీడా, పర్యాటకశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు భేటీ అయ్యారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఢిల్లీ వెళ్లిన మంత్రి మల్లాడి కేంద్ర హెూంశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, క్రీడలశాఖ మంత్రి రాజ్‌వర్ధన్ రాథోడ్, మత్స్యశాఖ కమీషనర్ ఎల్ శంకర్ తదితరులతో బేటి అయ్యారు. ముఖ్యంగా యానాంకు సంబంధించి ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న అకాల వర్ష నష్టపరిహారం, ఐలాండ్-5 భూముల అభివృద్ధికి సహకరిస్తావన్నారు. అదే విధంగా స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధికి సంబంధించి పలు అంశాలు చర్చించారు. కేంద్రం ఇవ్వవలసిన నిధులు తక్షణం విడదుల చేయాలని కోరడం జరిగిందన్నారు.

## రామకృష్ణకీర్తి అధ్యక్షతన పరవాడలో సమీక్ష సమావేశం



పరవాడ: పరవాడ డివిజన్ పరిధిలోని పశు వైద్య సిబ్బందికి పశు సంవర్ధక శాఖ అసిస్టంట్ డైరక్టర్, డా.రామకృష్ణ కీర్తి అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ప్రభుత్వం అమలు చేసే వివిధ పథకాలను అన్ని వర్గాల రైతులకు చేరువయ్యేలా చూడాలని సమావేశానికి హాజరయిన లంకెలపాలెం, పరవాడ చీపురుపల్లి, పెదగంట్యాడ వైద్యులు, వైద్యసిబ్బంది, గోపాలమిత్రలకు సూచనలు ఇస్తూ, పాడి రైతులకు అవసరమయ్యే ఊరూరా పశుగ్రాస క్షేత్రాల ప్రాముఖ్యతలను ప్రతీ రైతు వినియోగించుకొనేలా చేస్తూ క్రొత్తగా నియమించిన పశుమిత్రలను భాగస్వామ్యం చేస్తూ ప్రభుత్వ పథకాలను విజయవంతం అవ్వాలని కోరారు.

ఈ శిబిరంలో పశువైద్యులు డా.రాంబాబు, డా. వర్రపసాద్, డా.సుకన్య, పశువైద్య సిబ్బంది స్వామి నాయుడు, శ్రీను, స్వప్న, బాలాజీ, సంతోషి, సత్య మరియూ గోపాలమిత్రలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## కొనసాగుతున్న తపాలా ఉద్యోగుల ఆందోళన

యానాం : జిడిఎస్ పే కమిటీ సిఫార్సులను వెంటనే అమలుచేయాలని తపాలా ఉద్యోగులు యానాం తపాలా కార్యాలయం ముందు చేపట్టిన ఆందోళన 10వ రోజు కొనసాగుతుంది. ఉద్యోగులు విధులు బహిష్కరించి జిడిఎస్ ఉద్యోగులకు ఫించను అమలుచేయాలని ఆందోళన చేశారు. దేశ్యాప్తంగా తపాలా ఉద్యోగులు చేస్తున్న ఆందోళనకు మద్ధతు డిమాండ్లు నెరవేరేవరకు కొనసాగిస్తామని ఉద్యోగులు తెలిపారు. ఈ ఆందోళనలో ఎం బుల్లియ్య, జి సుబ్బారావు. సిహెచ్.వి. సుబ్రఎమణ్యం,కె. శారదాదేవి, డి. మల్లి, ఆర్. శ్రీనివాసురావు, ఎం. సత్యనారాయణ, జి సూర్యనారాయణ, కె. నాగేశ్వరరావు, ఎస్. వెంకన్న, సుబ్రఎమణ్యం తదితరులు పాల్గొన్నారు. తపాలా ఉద్యోగుల సమ్మెతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉద్యోగుల డిమాండ్‌లను కేంద్ర ప్రభుత్వం తక్షణం పరిష్కరించి తపాలా శాఖ ద్వారా అందుతున్న సేవలను అందేలా చర్యలు చేపట్టాలని పలు పార్టీలకు చెందిన నాయకులు డిమాండ్‌చేశారు.

## వాడిగా వేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

పెద్దాపురం : మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం గురువారం ఉదయం 11 గంటలకు కౌన్సిల్ సమావేశపు హాలులో ఛైర్మన్ రాజా సూరిబాబు రాజు అధ్యక్షతన ప్రారంభమైనది. ఈ సమావేశంలో పెద్దాపురం పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న ఆర్డివో భవన నిర్మాణంపై కొంత వాడిగా వేడిగా చర్చ జరిగింది. ఆర్డీవో భవనం తొలగించడానికి ఛైర్మన్ ప్రజాభిప్రాయ సేకరణ విషయం కౌన్సిల్‌లో ప్రస్తావించగా సాక్ష్యాత్తు రెవెన్యూ మంత్రి వర్యులే పాతభవనం కూల్చవద్దని ఆ ప్రాంతంలో నూతన భవనం నిర్మిస్తారని సభాముఖంగా ప్రకటించారు. ఆ సమావేశానికి ఛైర్మన్ రాజా సూరిబాబురాజు అధ్యక్షలు అటువంటప్పుడు కౌన్సిలో తొలగించడానికి కౌన్సిల్ ఆమోదం కోరడం విచారకరమని దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని వైఎస్ఆర్‌సిపి కౌన్సిలర్ జయరావు, మహిళా కౌన్సిలర్ తెలిపారు. కొంతమంది ఆమోదం కోరడం తప్పులేదని వాదించారు. ఛైర్మన్ సూరిబాబురాజు కౌన్సిలర్లు అభిప్రాయాలు చెప్పడంలో తప్పులేదని సర్దిచెప్పారు. అనంతరం అజండాలో గల 40 అంశాలు, అత్యవసర అజండాలో గల 80 అంశాలపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో కౌన్సిలర్లు, కమీషనర్ శేషాద్రి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన చినరాజప్ప

పెద్దాపురం : పెద్దాపురం, సామర్లకోట పట్టణ పరిధిలో జరుగుతున్న ఎడిబి రోడ్డులో గల శతాబ్ధి పార్కు, రూ. 40 కోట్లతో చేపట్టిన రోడ్లు విస్తరణ పనులను ఉపముఖ్యమంత్రి గురువారం ఉదయం పరిశీలించారు. పెట్రోలు బంకు వద్దగల రోడ్లు విస్తరణ పనులు, చెరువు నిర్మాణం పనులు పరిశీలించి ఈ సంవత్సరం ఆఖరులోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్లు విస్తరణ ద్వారా పెద్దాపురం నియోజకవర్గం రాష్ట్రంలోనే ఆదర్శవంతమైనదిగా తీర్చిదిద్దుతానని చినరాజప్ప అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్, రాజా సూరిబాబురాజు, వార్డు కౌన్సిలర్లు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి 'కెళ్ళ' కృషి చిరస్మరణీయం

అమలాపురం : విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి బ్రహ్మశ్రీ కెళ్ళ ప్రసాద్ చేసిన కృషి చిరస్మరణీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వర్ణకార సంఘ సీనియర్ నాయకుడు, అధికారి ప్రతినిధి బ్రహ్మశ్రీ కెళ్ళ ప్రసాద్ అకాల మృతికి చింతిస్తూ అమలాపురం పట్టణ విశ్వబ్రహ్మణ సంక్షేమ సంఘం, స్వర్ణకార సంక్షేమ సంఘాల సంయుక్త సమావేశంలో రెండు నిమిషాలు మౌనం పాటించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసారు. ఆయన సంఘానికి చేసిన సేవలు మరువరానివని ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా విశ్వబ్రహ్మణ సంఘ అధ్యక్షులు కట్టోజు సన్నయదాసు, స్వర్ణకార సంఘ గౌరవ అధ్యక్షులు తాళాబత్తుల అప్పలాచార్యులు, అనుపోజు శ్రీనివాస్, తాళాబత్తుల లక్ష్మణరావు, వీర్ని శేషుబాబు, దార్ల లోక్‌నాధాచార్యులు, ఆవుపాటి వేణుగోపాలకృష్ణ, పట్నాల వెంకట రమణ, మండా కొటేశ్వరావు, ఓడూరి సాయికిరణ్, చేబోలు గంగానాగేశ్వరరావు, తాళాబత్తుల నాగు, బొల్లోజు పెద్ద, మానేపల్లి ప్రకాష్, మోగంటి ఫణిప్రకాష్, బొల్లోజు శ్రీనివాస్, దాకోజు భీమశంకరం, ఛరణికొన బాబు తదితరులు పాల్గొన్నారు.

## భూ మార్పిడి చట్టాన్ని ఆర్.డి.ఒ.లు పటిష్టంగా అమలుపర్చాలి

### - జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

విశాఖపట్నం : భూమార్పిడి చట్టాన్ని రెవిన్యూ డివిజనల్ అధికారులు పటిష్టంగా అమలు పర్చాలని జిల్లా కలెక్టర్ మరియు డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీయల్ ప్రమోషన్ కమిటీ చైర్మన్ ప్రవీణ్ కుమార్ ఆదేశించారు. భూ మార్పిడికి సంబంధించి నక్కపల్లికి చెందిన సుమేథా బయో ప్రైవేట్ లిమిటెడ్ ప్రతిపాదనలను మూడు రోజుల్లో పరిష్కరించాలని నర్సీపట్నం రెవిన్యూ డివిజన్ అధికారిని ఆయన ఆదేశించారు.

మంగళవారం కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమల అభివృద్ధి కమిటి సమావేశం జరిగింది. కమిటి కన్వీనర్ మరియు జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఎ. రామలింగేశ్వరరాజు సమావేశ అజండాను అంశాలను వారీగా పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా కలెక్టర్‌కు వివరించారు. పరవాడ ఐలా పరిధిలోని పలు యూనిట్ల నుండి వసూలు చేస్తున్న ఆస్తిపన్నును ఆధునీకరించాలని చేసిన ప్రతిపాదనలకు కలెక్టర్ స్పందిస్తూ పరిశీలించి నివేదికను అందచేయాలని ఐలా కమిషనర్‌ను ఆదేశించారు.

సర్వే చేయవల్సిన 15 వేల యూనిట్లను జూన్ 15 కల్లా పూర్తిచేయాలని డిఆర్‌డిఎ, యుసిడి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆన్‌లైన్ ఎంఎస్‌ఎంఇ ఇన్‌సెంటివ్ క్లైమ్స్‌లో తిరస్కరించబడిన కేసులకు ధృవీకరణ పత్రాలు సమర్పించేందుకు జూన్ 15 వరకూ గడువు ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎపిఐఐసి జడ్‌ఎంలు యతిరాజులు, నాగేశ్వరరావు, కాలుష్య నియంత్రణా మండలి ఇఇ లక్ష్మీనారాయణ, ఎపిఇపిడిసిఎల్ ఉడా, జివిఎంసి పోలీస్, అగ్నిమాపక శాఖల అధికారులు, పలు పరిశ్రమలు ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతతో జలసిరి



విశాఖపట్నం : సృష్టిలో సకల జీవరాశులకు ఆధారం నీరు, ఈ నీరు నేడు అడుగంటి పోతున్నాయి. జల సిరులు ఉన్నప్పుడు సద్వినియోగం చేసుకోకుండా వృధాగా పాడుచేయడం జరుగుతుంది.

భూగర్భ జలాలు అటుగంటి పోతున్న ఈ తరుణంలో పెదవాల్తేరు రైతు బజారులో మార్కెటింగ్ శాఖ డి.డి. సుధాకర్ ఆదేశాలమేరకు ఇంకుడు గుంతను ఎస్టేట్ అధికారి రైతులతో తీయించడంజరిగింది. ఇంకుడు గుంతద్వారా భూగర్భ జలాలు కాపాడుకోవచ్చని, వచ్చే వర్షాకాలంలో నీరు నిలువ చేయాలనే సంకల్పంతో ఇటువంటి కార్యక్రమం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎస్టేట్ అధికారి డి. నలమహారాజుతో పాటు సహాయకులు నరేష్ మరియు మంచిపల్లి ఎర్రిబాబు, మాకిన ప్రసాద్, పెంటయ్య ఇతర రైతులు పాల్గొన్నారు.

## చింతపల్లిలో చేయూత - 2 ముగింపు కార్యక్రమం




విశాఖపట్నం : వైటిసి చింతపల్లి నందు చేయూత - 2 ముగింపు కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి రాహుల్‌దేవ్ శర్మ ఎస్‌పి, విశాఖపట్నం జిల్లా పోలీస్‌వారు హాజరయ్యారు. చేయూత-2 శిక్షణలో ఆదివాసి యువతులకు టైలరింగ్‌లో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో చింతపల్లి మరియు జికె వీధి మండలాల నుండి 30 మంది ఆదివాసి యువతులు హాజరైనారు. ఈ శిక్షణ గత నెల 25 నుండి జరుగుతుంది. ఈ శిక్షణలో పాల్గొన్న యువతులు వివిధ రకాల కుట్టడాలలో శిక్షణ పొందారు.

ఈ సందర్భంగా ఎస్‌పి రాహుల్ శర్మ మాట్లాడుతూ ఆదివాసి ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని అందుకే పోలీస్ మరియు ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలలో, శిక్షణలలో పాలుపంచుకుంటున్నారన్నారు. ఇప్పుడు యువత మావోయిస్టులు చెప్పే బూటకపు మరియు కల్లబొల్లి మాటలు వినే పరిస్థితులు లేవని అన్నారు. ఈ శిక్షణలో పాల్గొన్న ప్రతి యువతికి ఒక్కొక్క కుట్టు మిషన్ ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. వారు కుట్టిన వస్త్రాలు చూసి ప్రశంసించారు. మన్యం గ్రూప్‌కి జిల్లా పోలీస్ సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్‌డిపిఒ చింతపల్లి అనిల్ పులిపాటి, డిఎస్‌పి కమ్యూనిటీ పోలీసింగ్ రాజేంద్రకుమార్, ఐటిడిఎ స్పెషల్ ఆఫీసర్ రవీంద్ర, సిఐ చింతపల్లి చంద్రశేఖర్ మరియు సిఐ జికె వీధి నారాయణరావు పాల్గొన్నారు.


## ఉమ్మడి శ్మశాన వాటికను కబ్జా చేస్తున్న స్వాములు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకుడు కాళ్ల శంకర్

విశాఖపట్నం : హైకోర్టు ఉత్తర్వుల పేరుతో పాత వెంకోజి పాలేం, కోత్త వెంకోజి పాలెం గ్రామల ఉమ్మడి శ్మశాన వాటికను జ్ఞానానంద, రామానంద సాదు మఠ పీఠాదిపతి స్వామీ పూర్ణానంద సరస్వతి కబ్జా చేసారని ఇందుకు పరోక్షంగా ఒక ఎమ్మెల్సీ మరియు తెలంగాణ రాష్ట్రములోని ఒక స్వామీజీ హస్తం ఉందని స్థానిక గ్రామ పెద్దలు కాళ్ల శంకర్ అందోళణ వ్యక్తం చేశారు. గురువారంనాడు వేంకోజి పాలెం దరి స్థలంలో ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అయన మాట్లాడుతూ రామానంద స్వామీజీ పేరుతో సమీపంలోని మహిళలను మాయమాటలతో లోబర్చుకోవాలని చూస్తే గ్రామస్థులు అంతా తిరగబడ్డారని స్పష్టం చేశారు. అప్పటి నుంచి ఈ ప్రాంతం విడిచిపెట్టి వెళ్లి మరలా నేడు కొత్తకొత్త అవతారాలతో ఆరు ఎకరాల శ్మాశాన వాటిక భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తూన్నడని అవేదన వ్యక్తం చేశారు.

దీనిపై ఎక్కడవరకైన పోరాడుతామని తెలియజేశారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్వామీజీ బాగోతాలను విచారణ జరిపి తమకు న్యాయం చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే మఠం పేరుతో అశ్రమంలో మత్తుపదార్థాలు సేవించడం, మహిళలతో అసాంఘీక కార్యక్రమాలు జరుగుతున్నాయని దీనిపై పోలిస్ డిపార్ట్‌మెంట్ దృష్టి సారించాలని తెలియజేశారు.



# విద్యుత్ అదనపులోడు క్రమబద్ధీకరణ

### - జూలై 31 వరకు పొడిగింపు - ఏపీఈపీడీసీఎల్ సీఎండీ హెచ్.వై. దొర



విశాఖ సిటీ : అదనపు లోడును స్వచ్ఛందంగా క్రమబద్ధీకరించుకునే వారికి 50 శాతం రాయితీ పథకానికి గృహ విద్యుత్ వినియోగదారులనుండి అపూర్వ స్పందన లభించడంతో ఈ అవకాశాన్ని జూలై 31వ తేదీ వరకు పొడిగిస్తున్నామని సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ హెచ్.వై. దొర పేర్కొన్నారు. సంస్థ పరిధిలో 5 జిల్లాలనుండి ఈ నెల 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు 31,082 మంది గృహ విద్యుత్ వినియోగదారులు 47,055 కిలో వాట్ల అదనపు లోడును క్రమబద్ధీకరించుకోవాలని, సెక్యూరిటీ డిపాజిట్‌లు రూపంలోను 3,78,85,022 రూపాయలు చెల్లించారన్నారు. ఏపీఈఆర్‌సీ ఆదేశాల ప్రకారంగా అదనపు లోడు కలిగి ఉన్న వినియోగదారుడు కిలో వాట్ ఒక్కంటికి 1200 చొప్పున డెవలప్‌మెంట్ ఛార్జీల రూపంలో చెల్లించవలసి అదనపు లోడు క్రమబద్ధీకరింకునేందుకు

స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన గృహ వినియోగదారులు 600 రూపాయలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. అదనపులోడుకు సెక్యూరిటీ డిపాజిట్టుగా ప్రస్తుతం ఉన్న చార్జీలు యదావిధిగా చెల్లించవలసి ఉంటుందని అన్నారు.

ఏపీఈపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ వినియోగం గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది వినియోగంపై పెరిగిందని సిఎండీ హెచ్.వై. దొర అన్నారు. సంస్థ పరిధిలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు & పశ్చిమ గోదావరి జిల్లాలలో గత ఏడాది 280 మెగావాట్ల విద్యుత్‌ను వినియోగించగా ప్రస్తుత వినియోగం 3200 మెగావాట్లకు చేరిందన్నారు. గృహ విద్యుత్ వినియోగదారులు తాము ఏపీఈపీడీసీఎల్‌తో కుదుర్చుకున్న ఒప్పందం లోడు కన్నా ఎక్కువ లోడ్ వున్న విద్యుత్ పరికరాలను ఎప్పటికప్పుడు తమ గృహాలలో విద్యుత్ శాఖ అధికారులకు నివేదించకుండా అదనపు లోడును క్రమబద్ధీకరించుకోకుండా విద్యుత్‌ను వినయోగించడం వలన విద్యుత్ లోడ్ పెరిగి, ట్రాన్స్‌ఫార్మర్లపై అదనపు భారం పడడం వలన విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులు, లోవోల్టేజీ, ఫ్యూజ్ పోవడము, ట్రాన్స్‌ఫార్ల లోపం లేదా కాలిపోవడము వంటివి జరిగి విద్యుత్‌లో అంతరాయాలు ఏర్పడుతాయని అన్నారు.

ఈలోపమును అధిగమించుటకు గృహ విద్యుత్ వినియోగదారులు స్వచ్ఛందంగా ఎడిషనల్ లోడును క్రమబద్ధికరించుకొనుటకు ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి అనుమతితో ఏపీఈపీడీసీఎల్ ఈ అవకాశాన్ని పొడిగించిందన్నారు. జూలై 31వ తేదీ వరకు వినియోగదారులు ఏడిషనల్ లోడుకు తగిన డెవలప్‌మెంట్

చార్జీలు మీసేవ కేంద్రం ద్వారా చెల్లించి క్రమబద్ధీకరించుకోవాలని అన్నారు. ఈ పథకాన్ని మరొక్క రెండు నెలల పాటు పొడిగించడం వలన ఎక్కువ మంది వినియోగదారులు ఈ రాయితీని పొందేదుకు అవకాశం కలిగిందన్నారు. ప్రతీ ఒక్క వినియోగదారుడు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సిఎండి హెచ్‌వై దొర అన్నారు.

# మాతృ మరణాలు తగ్గించాల్సిందే

### సంబంధిత మెడికల్ అధికారులపై విచారణ చేపట్టండి

### వైద్య శాఖ పని తీరుపై కలక్టర్ ప్రవీణ్ కుమార్ సీరియస్




విశాఖపట్నం : ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ మాతృమరణాలు తగ్గించాలని ఆదేశించినప్పటికీ మాతృమరణాలు తగ్గడం లేదని జిల్లా వైద్య శాఖ అధికారులపై జిల్లా కలక్టర్ ప్రవీణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తంచేశారు. గురువారం సాయంత్రం స్థానిక కలక్టరేట్ కార్యాలయంలో మాతృమరణాలపై సమీక్షించారు. గత క్వార్టర్లీ సమావేశంలో 12 మాతృమరణాలు నమోదుకాగా ఈసారి ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలలకు సంబంధించి గ్రామీణ, ఏజెన్సీ, పట్టణ ప్రాంతాల్లో 16 కేసులు నమోదు కావడంపై కలక్టర్ అసహనం వ్యక్తం చేశారు. సంబంధిత మెడికల్ ఆఫీసర్లపై విచారణ నిర్వహించి తగుచర్యలు తీసుకోవలసిందిగా జిల్లా వైద్య శాఖ అధికారిని ఆదేశించారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని, అవసరం మేరకు మందులను, పౌష్ఠికాహారాన్ని అందించే విధంగా చూడాలన్నారు. తగు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి హిమోగ్లోబిన్, బిపి., తదితర పరీక్షలను నిర్వహించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో సరియైన రోడ్డు, వాహన సౌకర్యం లేక గర్భిణీలు, బాలింతలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, దీనితో మాతృమరణాలు సంభవిస్తున్నాయని వైద్యాధికారులు కలెక్టర్‌కు తెలుపగా ఇక ముందు అటువంటికేసులు నమోదు కాకుండా గర్భిణులను తగు జాగ్రత్తగా ఆసుపత్రికి చేర్చాలని వైద్యాధికారులకు సూచించారు. ఆసుపత్రి ప్రసవాలపై అవగాహన కలిగించాలన్నారు. ఇందు నిమిత్తం ఆశా వర్కర్లకు ప్రత్యేక శిక్షణ ఇప్పించాలన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాతృ మరణాలు తగ్గించాలని ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఎఎన్‌ఎంలకు ఆయా పిహెచసిల పరిధిలో ప్రత్యేక వైద్యాధికారులచే శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. నేటి నుండి సోమ, మంగళ, గురు, శుక్రవారాలలో బి.పి., హిమోగ్లోబిన్ చెకప్, హైరిస్క్ కేసులకు తీసుకోవలసిన జాగ్రత్తలు తదితరాలపై శిక్షణ ఇవ్వనున్నామన్నారు. అందుకు సంబంధించిన ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను తయారు చేయడం జరిగిందన్నారు. ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలలకు సంబంధించి గ్రామీణ, ఏజెన్సీ, పట్టణ ప్రాంతాల్లో హైబిపి., హైపోథైరాయిడ్, గుండె సంబంధిత తదితర పలు కారణాలతో 16 మాతృమరణాలు సంభవించాయని తెలిపారు. ఈ సమావేశంలో డిసిహెచ్‌ఎస్ డా.నాయక్, జిల్లా వైద్యాధికారులు, ఎఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

### మైలవరం నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు

# రూ.22.28 కోట్లు నిధులు మంజూరు

## మంత్రి దేవినేని ఉమా



మైలవరం: నియోజకవర్గంలో పంచాయతీరాజ్ మరియు ఆర్‌అండ్ బి పనులకు వివిధ గ్రాంట్ల ద్వారా రూ. 22.28 కోట్లు మంజూరైనట్లు ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. వి.వి రోడ్డు(విజయవాడ-విసన్నపేట) 7/6 కి.మీ నుండి 19/310 కి.మీ వరకు వైడ్నింగ్ స్ట్రేంగ్థనింగ్ (కందులపాడు వరకు)చేయుటకు రూ. 13.60 కోట్లు మజూరయ్యాయన్నారు. గతంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వేసిన మెటల్ రోడ్లను తారురోడ్లు గా గా మార్చుటకు పథకం ద్వారా వేసిన మెటల్ రోడ్లను తారురోడ్లు గా మార్చుటకు రూ.3.10 కోట్లు 1) మద్దులపర్వ నుండి కునపరాజుపర్వ వరకు వరకు కునపరాజుపర్వ వరకు వరకు 1.70 కోట్లు 2) కవులూరు-వెలగలేరు ఆర్‌అండ్ బి రోడ్డు నుండి కొత్తూరు తాడేపల్లి వరకు రూ. 1.40 కోట్లు మజూరైనట్లు తెలిపారు. జూర్యా గ్రాంట్ రూ.5.58 కోట్లు 1) పుల్లూరు నుండి సీతారాంపురం తండా కు 56 లక్షలు, 2) అన్నేరావుపేట నుండి అన్నేరావుపేట తండాకు 1 కోటి 2 లక్షలు 3) వివి రోడ్డు నుండి నాగులూరు తండా వయా సాయన్నపాలెం కు 2 కోట్ల 70 లక్షలు, 4) త్రిబులెక్స్ కాలనీ నుండి సూరాయపాలెం వరకు ఒక కోటి 30 లక్షలు మజూరైనట్లు వివరించారు. ఈ నిధులను గ్రామాల సర్పంచ్ లు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు సద్వినియోగం చేసుకొని గ్రామాలలో నాణ్యత తగ్గకుండా అభివృద్ధి పనులను చేపట్టాలని మంత్రి ఉమా సూచించారు.

# ప్రజా సంక్షేమానికే పెద్ద పీట

### పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు



కంచరపాలెం : టీడీపి హయాంలో ప్రజా సంక్షేమానికే పెద్ద పీఠ వేసినట్లు ప్రభుత్వ విప్ , పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు పేర్కున్నారు. ఈమేరకు జీవీఎంసీ 41 వ వార్డు పరిది కాయిత పైడయ్య కల్యాణ మండపం వద్ద గురువారం మద్యాహ్నం లబ్ధి దారులకు ఎన్ .టి.ఆర్ అర్బన్ హౌసింగ్ స్కీమ్ 2 .50 లక్షల సబ్ సిడి రుణాల మంజురు పత్రాలను పంపిణీ చేసిన ఆయన ఈసందర్బంగా మాట్లడుతూ రాష్ట్ర విభజన అనంతరం లోటు బడ్జెట్ ఉన్న ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన ప్రజలకు అండగ నిలబడిన టీడీపి ప్రభుత్వం ప్రతి ఒక్కరు సొంత ఇల్లు కలిగి ఉండాలన్న లక్ష్యంతో ఎన్ .టి.ఆర్ అర్బన్ హౌసింగ్ స్కీమ్ పేరిట ఇల్లు నిర్మించే విదంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు చేపట్టారన్నారు. ఇప్పటికే పశ్చిమ నియోజకవర్గంలో 6000 మందికి లబ్ది చేకూర్చమని అందులో ఇప్పటికి 2800 లబ్దిదారులు గృహ నిర్మాణపనులు ప్రారంభించగా కొన్నిచోట్లలో గృహ నిర్మాణపనులు పుర్తయినట్లు తెలిపారు . ఈమేరకు 36 , 41 , 42 , 43 వార్డు లకు సంబందించి మొత్తం 67 మంది లబ్ధిదారులకు 2 .50 లక్షల సబ్ సిడి రుణాల మంజురు పత్రాలను పంపిణీ చేసినట్లు ఈసందర్బంగా ఆయన తెలియజేశారు . కార్యక్రమంలో టీడీపి 41 వ వార్డు అద్యక్షుడు పెంటకోట కోట త్రినాద్ రావు , 43 వ వార్డు అద్యక్షుడు శరగడం రాజశేఖర్ వార్డు నాయకులు పెంటకోట అజయ్ బాబు, కార్తిక్ కుటా, శరగడం రంజిత్ కుమార్ స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గున్నారు .

## విరాట్ కోహ్లీ మళ్లీ మొదలెట్టేశాడు..!

న్యూఢిల్లీ : మెడనొప్పి కారణంగా ఇంగ్లాండ్‌లో జరుగుతున్న కౌంటీ మ్యాచ్‌ల నుంచి అనూహ్యంగా తప్పుకున్న భారత కెప్టెన్ విరాట్ కోహ్లి మళ్లీ బ్యాట్ అందుకున్నాడు. ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2018 సీజన్‌లో బౌండరీ లైన్ వద్ద క్యాచ్ కోసం ప్రయత్నిస్తూ విరాట్ కోహ్లి స్వల్పంగా గాయపడిన విషయం తెలిసిందే. దీంతో.. జూన్ 1 తర్వాత షెడ్యూల్ ప్రకారం కౌంటీల్లో ఆడాల్సిన విరాట్ కోహ్లి తప్పుకుని.. కొద్దిరోజులుగా ఇంటి దగ్గరే విశ్రాంతి తీసుకుంటున్నాడు.

కానీ.. గురువారం అసిస్టెంట్ కోచ్ సంజయ్ భంగర్ పర్యవేక్షణలో కోహ్లి కాసేపు నెట్స్‌లో ప్రాక్టీస్ చేసినట్లు తెలుస్తోంది. జూలైలో కీలకమైన ఇంగ్లాండ్ పర్యటన ఉన్న నేపథ్యంలో అప్పటిలోపు పూర్తి స్థాయిలో ఫిటెనెస్ సాధించడమే కాకుండా.. బ్యాటింగ్‌లోనూ మెరుగులు దిద్దుకోవాలని కోహ్లి ఆశిస్తున్నాడు.

## మహాభారత కాలం నుంచే జర్నలిజం ఉంది!

లక్నో: బీజేపీ నేతల మాటలకు అడ్డూ అదుపూ లేకుండా పోతున్నది. ఈ ఆధునిక కాలపు ఆవిష్కరణలు ఎప్పుడో పురాణాల్లో ఉన్నాయని ఈ మధ్య బీజేపీ నేతలు చెబుతున్నారు. అందులో తాజాగా ఉత్తర ప్రదేశ్ మంత్రి దినేష్ శర్మ కూడా చేరారు. ఆయన లెక్క ప్రకారం జర్నలిజం మహాభారత కాలంలోనే మొదలైందట. హిందీ జర్నలిజం డే సందర్భంగా మధురలో జరిగిన కార్యక్రమంలో దినేష్ శర్మ మాట్లాడారు.

జర్నలిజం ఎక్కడ మొదలైంది అన్నదానిపై ఇప్పుడున్న వాదనలన్నింటినీ ఆయన కొట్టి పారేశారు. అసలు జర్నలిజం మహాభారత కాలంలోనే ఉందంటూ.. ఓ ఉదాహరణ కూడా చెప్పారు. మహా భారతంలో సంజయ అనే పాత్రను ఈ సందర్భంగా ప్రస్తావించారు.




### తెలుగుదేశం హయాంలో

## అన్ని సామాజిక వర్గాలకూ సాయం

- నంద్యాల, ఆళ్లగడ్డలో కాపు భవన్ ఏర్పాటు
- టూరిజం మంత్రిని కలిసిన ఏపీ కాపు కార్పొరేషన్ ఎం.డి.శివశంకర్



అమరావతి: తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరుగుతోందని ఏపీ పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిల ప్రియ పేర్కొన్నారు. ఏపీ కాపు కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ మంత్రి భూమా అఖిల ప్రియను మర్యాదపూర్వకంగా వెలగపూడి సచివాలయంలో కలుసుకున్నారు. కర్నూలు జిల్లాలో కాపుల సంక్షేమానికి పథకాల అమలుపై మంత్రి ఎండి శివశంకర్ తో చర్చించారు. ఇప్పటికే నంద్యాలకు కాపు భవన్ మంజూరయిందని, అలాగే ఆళ్ళగడ్డలోనూ ఏర్పాటు చేయాలని అఖిల ప్రియ కోరారు. దీనికి ప్రతిపాదనలు రూపొందిస్తే, వెంటనే చర్యలు తీసుకుంటామని ఎండి తెలిపారు. దీనితోపాటు ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో మహిళలకు టైలరింగ్ శిక్షణ యూనిట్లను ఆరు వరకు ఏర్పాటు చేయనున్నామన్నారు. మహిళలకు ఉచిత శిక్షణతోపాటు 3 వేల రూపాయల స్టయిఫండ్, కుట్టుమిషన్ అందిస్తామన్నారు. కాపు కార్పొరేషన్ నుంచి ఆటో డ్రైవర్లకు సబ్సిడీపై కార్లు కూడా అందించనున్నామని ఎం.డి. తెలిపారు. వీటన్నింటికీ ప్రతిపాదనలు సత్వరం రూపొందించాలని టూరిజం మంత్రి అఖిల ప్రియ అధికారులను కోరారు.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

# విశాఖ క్రీడల ఆషాకిరణం భానుప్రకాశ్

స్వాతి కృష్ణారెడ్డి



విశాఖ సిటీ : విశాఖ సిటీ అంతర్జాతీయ కళలకు, క్రికెట్ మ్యాచ్‌లకు పేరెన్నిక గన్నదని స్వాతి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం తన సంస్థ ప్రధాన కార్యాలయంలో మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా ఎంతోమంది విశాఖ వాసులకు సహాయం అంద చేశామని, స్వాతీ సహాయ సహకారాలతో దేశంలోనే కాకుండా విదేశాలలో సైతం రాణించిన పెద్ద పెద్ద క్రీడాకారులు వున్నారని అన్నారు. ఇందులో భాగంగా ఎస్. భానుక్రాష్‌కు కూడా సాయమందించారు. అందుకు స్వాతి క్రిష్ణారెడ్డికి తాను కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నాడు. పేదరికం తనని భాదిస్తున్నా ఎంతో కష్టపడి భారత్ క్రికెట్ టీం అండర్-19కు ఎస్. భానుక్రాష్ ఎంపిక అవ్వడం విశాఖ నగర వాసులు గర్వించదగ్గ విషయం అని స్వాతీ క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. స్థానిక పూర్ణామార్కెట్ దగ్గర పెరికి వీధిలో ఉంటున్న ఎస్.భానుప్రకాశ్ తండ్రి ఎస్.నాగేశ్వరరావు నైట్ సెక్యూరిటీ గార్డ్ పనిచేస్తున్నాడు. చాలా ఆర్థిక ఇబ్బందులు పడుతూ ఒక పక్క డిగ్రీ చదువుతూ కష్టపడి ఇండియన్ క్రికెట్ అండర్-19 జట్టుకు ఎంపికై, జూన్ 10 నుండి శ్రీలంకలో జరగనున్న పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఈ విషయం తెసుకున్న టిడిపి సీనియర్ నాయకుడు, స్వాతీ ప్రమోటర్స్ చైర్మన్ స్వాతీ క్రిష్ణారెడ్డి తన కార్యాలయంలో భానుప్రకాశ్‌కు శ్రీలంక వెళ్ళడానికి తగిన ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీల్లో భానుప్రకాశ్ క్రీడా స్పూర్తితో ఘన విజయం సాధించి భారత దేశానికి, విశాఖ నగరానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాక్షించారు.

# ఉక్కు సీఎండీకి పదవీ విరమణ



విశాఖపట్నం : విశాఖ స్టీల్ ప్లాంట్ దేశ విదేశాల్లో మంచి పేరుపొందిందని, స్టీల్ సరఫరాలో ప్రాధాన్యత కలిగి ఉందని ఉద్యోగులు, కార్మికులందరూ సమిష్టిగా పని చేసి భారత దేశంలోనే విశాఖ ఉక్కును ప్రధమ స్థానంలో నెలబెట్టారని విశాఖ స్టీల్ ప్లాంట్ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ మధుసూదన్ పేర్కొన్నారు. గురువారం తన పదవీ విరమణ సందర్భంగా మాట్లాడుతూ అధికారులు, కార్మికులు సంస్థ ప్రయోజనాల పట్ల చూపించిన అకుంఠిత దీక్షను ఆయన మెచ్చుకున్నారు. సంస్థ సమస్యల పరిష్కారానికి సీఎండి చేసిన ఎనలేని కృషిని సిబ్బంది ప్రశంసించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విస్తరణకు ఆయన చేసిన ప్రగతి అనిర్వచనీయమైనదని అన్నారు. సీఎండీని వరించిన అవార్డులకు లెక్కే లేదని వారు ప్రశంసించారు.

# నాలుగేళ్ల అబద్ధంపై గెలుపు ఇది

## తబస్సుమ్ హసన్



లఖ్‌నవు: భాజపా అధికారంలో ఉన్న ఉత్తర్‌ప్రదేశ్‌లో ఆ పార్టీకి మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. యూపీలో మరో లోక్‌సభ స్థానాన్ని భాజపా కోల్పోయింది. గోరఖ్‌పూర్, ఫూల్‌పూర్ ఉప ఎన్నికలో ఓటమి పాలైన తర్వాత ప్రతిష్టాత్మకమైన కైరానా నియోజకవర్గంలోనూ భాజపాకు ఓటమి తప్పలేదు. ప్రతిపక్షాలన్నీ ఏకమై ఉమ్మడి మద్దతుతో నిలబెట్టిన ఆర్ఎల్‌డీ(రాష్ట్రీయ లోక్‌దళ్) అభ్యర్థి తబస్సుమ్ హసన్ భారీ మెజారిటీతో అఖండ విజయం సాధించింది. ఆమెకు కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, బహుజన్ సమాజ్‌తో పాటు ఆప్, సీపీఐ కూడా మద్దతు తెలిపాయి. తన భాజపా ప్రత్యర్థి మృగాంక సింగ్‌పై హసన్ దాదాపు 50వేల ఓట్లకు పైగా మెజారిటీతో గెలిచి చరిత్ర సృష్టించారు. ఈ విజయంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. 2014 తర్వాత ఉత్తర్‌ప్రదేశ్ నుంచి లోక్‌సభకు పోటీ చేసి, గెలిచిన ముస్లిం మహిళగా తబస్సుమ్ హసన్ నిలిచింది.

ఇది నిజమైన గెలుపు. ప్రతీ ఒక్కరూ ముందుకు వచ్చి నాకు మద్దతు ఇచ్చారు. వాళ్లందరికీ కృతజ్ఞతలు. ఇతర పార్టీల నేతలు కూడా నాకు మద్దతు ఇచ్చారు. ఇది నాలుగేళ్ల అబద్ధంపై గెలుపు అని హసన్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈవీఎంల తారుమారు వివాదంపై స్పందించారు. భవిష్యత్‌లో జరగనున్న ఎన్నికలు ఈవీఎంలు ఉపయోగించకూడదని ఆమె డిమాండ్ చేశారు. ప్రతిపక్ష ఐక్యతకు ఇది విజయమని ఆమె అన్నారు.

2009లో హసన్ తొలిసారిగా లోక్‌సభ ఎన్నికల్లో బీఎస్పీ తరఫున పోటీ చేశారు. కానీ, ఆమె భాజపా అభ్యర్థి చేతిలో ఓటమి చవిచూశారు. ఆ తర్వాత బీఎస్పీని వీడి సమాజ్‌వాదీ పార్టీలో చేరారు. 2014 ఎన్నికల్లో కైరానా స్థానం నుంచి భాజపా అభ్యర్థి హుకుమ్ సింగ్‌కు వ్యతిరేకంగా ఆమె కొడుకు నహిద్‌ను నిలబెట్టారు. కానీ ఈ ఎన్నికల్లో హుకుమ్ సింగ్ గెలుపొందారు.

హుకుమ్ సింగ్ మరణంతో కైరానా నియోజకవర్గం ఖాళీ అయ్యింది. దీంతో ఉప ఎన్నిక నిర్వహించారు. భాజపా తరఫున హుకుమ్ సింగ్ కుమార్తె మృగాంక సింగ్ పోటీ చేయగా.. ఆమెకు ప్రత్యర్థిగా ఆర్‌ఎల్‌డీ అభ్యర్థి తబస్సుమ్ హసన్ నిలబడ్డారు. ఆమెకు ఎస్పీ బీఎస్పీ, కాంగ్రెస్ పార్టీలు మద్దతు ఇచ్చాయి.

# భార్యకు ప్రియుడితో పెళ్లి చేసిన భర్త...



కాన్పూర్ : బాలీవుడ్ బ్లాక్ బస్టర్ మూవీ హమ్ దిల్ దే చుకే సనమ్ లో లాగా సాక్షాత్తూ భర్త పెళ్లి అయిన మూడునెలలకే తన భార్యకు ఆమె ప్రియుడితో పెళ్లి జరిపించిన ఘటన ఉత్తర్రపదేశ్ రాష్ట్రంలో జరిగింది. శనిగ్వాన్ గ్రామానికి చెందిన సుజిత్ అలియాస్ గోలు తన భార్య శాంతిని ఆమె ప్రియుడు లక్నో ప్రాంతానికి చెందిన రవినిచ్చి పెళ్లి జరిపించిన ఘటన సంచలనం రేపింది. శనిగ్వాన్ గ్రామానికి చెందిన సుజిత్ శ్యామ్ నగర్ వాసి అయిన శాంతిని ఈ ఏడాది ఫిబ్రవరి 19వతేదీన వివాహం చేసుకున్నాడు. పెళ్లి అనంతరం 15 రోజులకే నవ వధువు శాంతి అత్తింటి నుంచి పుట్టింటికి వెళ్లిపోయింది. శాంతి పుట్టింటికి వెళ్లి తిరిగి రాకపోవడంతో భర్త సుజిత్ ఏమైందని భార్యను అడిగాడు.

తాను లక్నోకు చెందిన రవి అనే యువకుడిని ప్రేమించానని, తన ఇష్టానికి వ్యతిరేకంగా పెద్దలు పెళ్లి చేశారని శాంతి భర్తకు చెప్పింది.దీంతో సుజిత్ శాంతి తల్లిదండ్రులను ఒప్పించి ఆమె ప్రియుడితో పెళ్లి చేస్తానని భార్యకు మాటిచ్చాడు. భార్యకు ఇచ్చిన మాట ప్రకారం సుజిత్ రవిని కలిసి పెళ్లికి ఒప్పించాడు. శనిగ్వాన్ గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో సుజిత్ కొద్దిమంది అతిధుల సమక్షంలో భార్య శాంతి, ప్రియుడు రవిల వివాహం జరిపించాడు.

సుఖంగా జీవనం సాగించాలంటే తన భార్యను కోరుకున్న యువకుడికి ఇచ్చి పెళ్లి చేయడమే మేలని తాను భావించి పెళ్లి చేశానని సుజిత్ చెప్పారు. సుజిత్ పెద్ద మనసును స్థానిక పోలీసులు, గ్రామస్థులు అభినందించారు.

# పొగాకు వాడటానికి వ్యతిరేకంగా సైకత శిల్పం

కాకినాడ:ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకినాడ ఎన్టీఆర్ బీచ్ లో శైకత శిల్పం ఏర్పాటు చేశారు రంగంపేటకు చెందిన శైకత శిల్పి దేవిన శ్రీనివాసర్రావు అందమైన మీ కుటుంబాలు అదృశ్యం కావద్దు మీరు అన్న నినాదంతో ఏర్పాటు చేశారు పొగాకు వాటి ఉత్పత్తులు వల్ల ప్రజలకు కలుగుతున్న అనర్థాలు క్యాన్సర్ వంటి వ్యాధి బారిన పడి చనిపోకూడదన్న ఉద్దేశ్యంతో తను శైకత శిల్పం రూపొందించినట్లు శ్రీనివాసర్రావు చెప్పారు

# ధోనీతో ఆడతానని ఎవరూ ఊహించి ఉండరు



ముంబయి: ఐపీఎల్‌లో చెన్నై సూపర్‌కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహించిన హర్భజన్ సింగ్ చేసిన ఓ ట్వీట్ అభిమానుల మనసులను దోచుకుంది. 2011లో ముంబయిలోని వాంఖడే మైదానంలో ధోనీ నాయకత్వంలోని టీమిండియా ప్రపంచకప్ సొంతం చేసుకున్న విషయాన్ని భజ్జీ గుర్తు చేశాడు. ఇప్పుడు అదే మైదానంలో ధోనీ నాయకత్వంలోని చెన్నై సూపర్ కింగ్స్ ఈ ఏడాది ఐపీఎల్ విజేతగా నిలిచింది. దీంతో వాంఖడే ఇద్దరికీ కలిసొచ్చిన మైదానం అంటూ భజ్జీ సరదాగా పేర్కొన్నాడు.

ఇదే మైదానంలో 2011లో భారత్ ప్రపంచకప్ గెలిచింది. ఆ జట్టులో మేమిద్దరం ఉన్నాం. ఐపీఎల్‌లో మేమిద్దరం ఒక జట్టు తరఫున ఆడతామని వేలానికి ముందు ఎవ్వరూ ఊహించి ఉండరు. ఐపీఎల్‌లో పదేళ్ల పాటు ఇద్దరం ప్రత్యర్థులుగానే తలపడ్డాం. కానీ, ఇప్పుడు ఇద్దరం ఒకే జట్టులో ఆడాం. మళ్లీ విజేతగా నిలిచాం. వాంఖడే మైదానం మాకు ఎంతో కలిసొచ్చింది కదూ?' అంటూ ట్విటర్లో పేర్కొన్నాడు భజ్జీ. అంతేకాదు ధోనీతో పాటు ఐపీఎల్ ట్రోఫీతో కలిసి దిగిన ఫొటోను భజ్జీ ఈ సందర్భంగా అభిమానులతో పంచుకున్నాడు. ఈ ట్వీట్ అభిమానుల్ని విశేషంగా ఆకట్టుకుంది. ఔను.. మీ ఇద్దరికీ ఇది కలిసొచ్చిన మైదానం, ప్రపంచకప్ ఛాంపియన్స్, మీరే విజేతలు అంటూ నెటిజన్లు కామెంట్లు పెట్టారు.

ఈ ఏడాది జనవరి చివరి వారంలో నిర్వహించిన వేలంలో హర్భజన్‌ను తీసుకునేందుకు ముంబయి ఇండియన్స్ ఆసక్తి కనబరచకపోవడంతో చెన్నై సూపర్‌కింగ్స్ అతన్ని సొంతం చేసుకుంది. అనుభవం ఉన్న స్పిన్నర్ జట్టులో ఉండాలన్న ధోనీ సలహా మేరకే భజ్జీని తీసుకున్నట్లు ఆ తర్వాత ఆ జట్టు యాజమాన్యం తెలిపింది.

# సూర్రెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రముఖులు









